పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 112 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 24-7-2026 పేజీలు 12 వేల 5/-

యువత భవితే ముఖ్యం

- అదే మా ప్రాధాన్యం
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తాం
- ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులకు త్వరితంగా, కఠినమైన శిక్షలు పడేలా చూస్తాం
- ఎక్స్‌లో ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన
- నెలన్నర తర్వాత ప్రధాని స్పందించారు
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులున్నా లీకేజీలు జరుగుతున్నాయి
- కారణం.. ధర్మేంద్ర ప్రధాన్ అసమర్థత
- ఆయన రాజీనామా చేసే వరకూ కదిలేది లేదు
- ప్రజాగ్రహం మోదీ మీదకూ మళ్లుతోంది: సీజేపీ

న్యూఢిల్లీ, జూలై 23: మీడియా టుడే
గత కొన్ని వారాలుగా దేశాన్ని కుదిపేస్తున్న నీట్ పేపర్ లీకేజీ, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఉద్యమంపై ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యులైన వారికి వీలైనంత త్వరగా కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మేరకు గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'మన యువత సంక్షేమం, భవిష్యత్తుకన్నా ముఖ్యమైనది ఏదీ లేదు. ఇదే మాకు అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం. యువత భవిష్యత్తుకు నష్టం చేసే ప్రయత్నాలు చేసే వారిని ఉపేక్షించేది లేదు' అని మోదీ పేర్కొన్నారు. పేపర్ లీకేజీలకు సంబంధించి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ప్రధాని వెల్లడించారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్లో ఇదొక ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. ప్రధాని ప్రకటనపై సీజేపీ అధికార ప్రతినిధి అశుతోష్ రంకా స్పందిస్తూ.. 'నెలన్నరగా జరుగుతున్న నిరసనల తర్వాత మొత్తానికి ప్రధాని ఈ విషయాన్ని పట్టించుకున్నారు. బహుశా ఆయన విదేశీ పర్యటనలు పూర్తయి భారత్‌కు వచ్చినట్లున్నారు. ఏదేమైనా ఇదొక మంచి పరిణామమే. కానీ, ఇప్పటికే జరిగిన పేపర్ లీకేజీలకు సంబంధించిన బాధ్యులకు మీరు ఏ శిక్షలు విధించారు? గాయం అయిన తర్వాత మందు రాయటం ఒకటైతే.. అసలు గాయం కాకుండా చూడటం మరొకటి. వ్యవస్థను నడుపుతున్న వాళ్లు అసమర్థులు, నిజాయితీ లేని వారు కాబట్టి గాయాలు పునరావృతమవుతున్నాయి. కాబట్టి, ఈ చర్యలు ఎంతమాత్రం సరిపోవు' అని పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు సమస్యకు పరిష్కారం కాదన్నారు. 'దేశంలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఉన్నా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయి.. దానికి కారణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అసమర్థత. ఎటువంటి లోపాలకు తావు లేని సమర్థమైన పరీక్షల వ్యవస్థను నెలకొల్పటంలో ఆయన విఫలమయ్యారు. ఈ దేశ యువత ఒకే ఒక్కటి డిమాండ్ చేస్తోంది.. అది జవాబుదారీతనం మాత్రమే' అని తెలిపారు. ప్రధాని మోదీ ప్రకటన.. అసలు డిమాండ్ల నుంచి దృష్టి మళ్లించే యత్నమని, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై అది ఒక క్రూరమైన జోక్ అని ఆరోపించారు. తాము సుదీర్ఘమైన న్యాయప్రక్రియలను కోరుకోవటం లేదని, తక్షణ న్యాయాన్ని, జవాబుదారీతనాన్ని అడుగుతున్నామని.. ధర్మేంద్ర ప్రధాన్‌పై చర్యలు తీసుకోవటంతో దానిని ప్రారంభించాలని అశుతోష్ రంకా డిమాండ్ చేశారు.

గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ!

దాని అడుగుజాడల్లోనే నీట్ స్కాం.. సీబీఎస్ఈ ఫలితాల్లోనూ ఘోర వైఫల్యం

- తెలంగాణలో 27 మంది ఇంటర్ పిల్లల్ని పొట్టనబెట్టుకుంది
- ఆ సంస్థతో కేటీఆర్‌కు సంబంధమే లేకుంటే దాని అవకతవకలపై విచారణ కోరాలి
- ప్రధాన్ రాజీనామా ఎందుకు కోరవు?.. బ్యారేజీల్లో అవినీతితో హరీశ్ పదవి ఊడింది
- నాకు 2 ఓట్లు ఉంటే పోలీసు కేసు పెట్టండి.. తప్పుడు ఫిర్యాదైతే పెట్టినోళ్లే జైలుకు
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 23 : మీడియా టుడే
వివాదాస్పద గ్లోబరీనా కంపెనీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ కంపెనీతో కేటీఆంకు నిజంగా సంబంధమే లేకుంటే దానిపైవిచారణ కోరుతూ సీసీఎస్‌లో ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించి సదరు కంపెనీ అక్రమ లావాదేవీలన్నీ బయటికి తీస్తామన్నారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా అడ్వయిజరీ కమిటీ హాల్లో గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్లోబరీనా సంస్థకు ఇంటర్ పరీక్షా పత్రాలు దిద్దే కాంట్రాక్టును అక్రమంగా కట్టబెట్టారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఆ కంపెనీ తప్పిదాల వల్ల 2019లో 27 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అప్పుడే ఆ కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, క్రిమినల్ కేసు కట్టి లోపల వేయాల్సి ఉందని చెప్పారు. కేసీఆర్ అలా చేయకుండా వదిలేయడం వల్ల ఆ కంపెనీ కో ఎంప్ట్‌గా పేరు మార్చుకుని సీబీఎస్సీ ప్రశ్నాపత్రాలు దిద్దే కాంట్రాక్టు పొందిందని అన్నారు. సీబీఎస్సీ పరీక్షల నిర్వహణలోనూ ఇవే తప్పులు జరిగాయన్నారు. ఈ అవకతవకల ఆదర్శంగానే నీట్ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో కేటీఆర్‌కు ఏ సంబంధం లేకుంటే ఆ కంపెనీ అవకతవకలపై విచారణ కోరుతూ సీసీఎ?సలో ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి జన్వాడ ఫామ్ భూములు ఏ రాజుల నుంచి కేటీఆర్‌కు వచ్చాయి? గ్లోబరీనా కంపెనీలో ఉన్నది ఏ రాజులు? ఆ రాజుల వెనుక ఉన్న యువరాజు? ఎవరు అన్న వివరాలు, లావాదేవీలు అన్నీ బయటికి వస్తాయని చెప్పారు. ఇప్పటికే విజిలెన్స్ విచారణ జరుగుతోందని, నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. గ్లోబరీనా వ్యవహారంపైన కేటీఆర్ క్షమాపణలు చెప్పి, అమర వీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసి, ఆ తర్వాత మాట్లాడాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ తనపై వేసిన పరువు నష్టం దావా విషయంలో ముఖ్యమంత్రి స్పందిస్తూ, పరువు ఉన్నవాళ్లు వేస్తే దాన్ని పరువు నష్టం దావా అంటారన్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీక్‌పై దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా కేటీఆర్ ఇప్పుడు ధర్నా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. పిల్లలు రోడ్లపైన దెబ్బలు తింటుంటే వెంటనే ఎందుకు రోడ్లపైకి రాలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామాను బీఆర్ఎస్ ఎందుకు కోరట్లేదని నిలదీశారు.

ఎల్‌నినో ప్రభావం తీవ్రమే

తాగునీటికి కటకట రావొచ్చు.. ఎద్దడి నివారణకు ప్రాధాన్యం

- పశుగ్రాసానికి కొరత రావొద్దు.. ఉన్న నీటిని పొదుపుగా వాడాలి
- ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి
- కృష్ణా డెల్టాలో వరి ఎక్కువ సాగు చేయకుండా చూడాలి
- వర్షాభావంతో రైతు నష్టపోకూడదు.. సబ్సిడీపై సీడ్‌బాల్స్
- బనకచర్ల మీదుగా గోదావరి-కావేరి సంధానానికి కేంద్రం ఓకే
- దీపం-2 కింద 4 నెలలకోసారి ఒకే రోజు లబ్ధిదారులకు డబ్బులు
- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి 1న ప్రధాని వస్తున్నారు
- ఆగస్టు చివర్లో మదనపల్లెలో ఉద్యాన హబ్ ప్రారంభం: సీఎం



అమరావతి, జూలై 23: మీడియా టుడే
దేశవ్యాప్తంగా ఉన్న ఎల్‌నినో ప్రభావంతో ఈసారి క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. తాగునీటికీ తీవ్ర సమస్యలు ఎదురుకావచ్చని హెచ్చరించారు. సంక్షోభాన్ని అధిగమించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, తాగునీటికి తొలి ప్రాధాన్యమివ్వాలని, పశుగ్రాసానికి కొరత రాకుండా చూడాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎల్‌నినో సంక్షోభాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. గురువారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చ అనంతరం ఎల్‌నినోపై సీఎం మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ విషయంలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ జోక్యం చేసుకుని.. పశ్చిమ గోదావరి జిల్లాలో 59 శాతం లోటు వర్షపాతం ఉంటే 460 శాతం అధికంగా వరి విస్తీర్ణం జరిగినట్లు అధికారులు చూపుతున్నారని, ఇలాంటి పరిస్థితులను ఎలా అధిగమిస్తామని ప్రశ్నించారు. సీఎం స్పందిస్తూ.. ఇప్పటికే వేసిన వరిని బతికించేందుకు చర్యలు తీసుకుంటూనే అదనంగా ఎవ్వరూ వరి సాగు చేయకుండా చూడాలన్నారు. వర్షాభావంతో రైతులు నష్టపోకుండా సబ్సిడీపై సీడ్‌బాల్స్ అందించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. గోదావరి-కావేరి అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందని, ఏపీ, కర్ణాటక, తమిళనాడుతో పాటు తెలంగాణకూ ఎంతో ప్రయోజనమని సీఎం వివరించారు. బనకచర్ల మీదుగా గోదావరి-కావేరి లింక్‌తో తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం తగ్గడంతో పాటు తమిళనాడులో తాగునీటి సమస్యకు చెక్ పెట్టొచ్చని తెలిపారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి మూడు ప్రతిపాదనలపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. పొగాకు రైతులకు రూ.60 వేలు వడ్డీ లేని రుణం ఇవ్వడం.. లోగ్రేడ్ రకానికి పొగాకు బోర్డు నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) ఇవ్వడం.. ఆథరైజ్డ్ క్రాప్ (నిర్దేశిత విస్తీర్ణంలో పొగాకు సాగు) వేసిన వారికి ఆర్థిక సాయం చేయాలన్న ఈ మూడు ప్రతిపాదనల కంటే.. వారి రుణాలను రీషెడ్యూల్ చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని కొందరు మంత్రులు సూచించారు. వీటిలో రైతులకు ఏది ఉపయుక్తంగా ఉంటుందో పరిశీలించాలని సీఎం కోరారు. పొగాకు బోర్డు అధికారులు శుక్రవారం వస్తున్నారని, వారితో చర్చల అనంతరం దీనిపై మరింత స్పష్టత వస్తుందని అన్నారు.

నాలుగో రోజూ స్తంభించిన పార్లమెంట్

- నీట్‌పై చర్చకు సిద్ధమన్న ప్రభుత్వం - ధర్మేంద్ర రాజీనామాకు విపక్షాలు పట్టు
- బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు - రిజిజు, సీతారామన్, గోయల్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23: మీడియా టుడే
ప్రతిపక్షాల నిరసనలతో పార్లమెంట్ ఉభయ సభలు నాలుగోరోజూ, గురువారం కూడా స్తంభించిపోయాయి. నీట్‌పై చర్చించడానికి సిద్ధమేనని కేంద్రప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థుల పట్ల పోలీసుల క్రూరత్వంపైనా చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో ఎలాంటి కార్యకలాపాల్లేకుండా ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. విపక్షాల నిరసనల నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకున్నారు. అలాగే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, టీఎంసీ ఎంపీలు సౌగతరాయ్, మహువా మొయిత్రా తదితరులూ స్పీకర్‌తో సమావేశమై చర్చించారు. నీట్ వ్యవహారంపై ప్రభుత్వం తన వైఖరిని వివరించేందుకు సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. తాము చర్చించడానికి సిద్ధంగా ఉన్నా ప్రతిపక్షాలే తప్పించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ కేసులో నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. విద్యార్థులకు న్యాయం చేసేందుకుసిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ వైర్‌పర్సన్ చర్చకు అంగీకరించినా, విపక్షం సభాకార్యకలాపాలకు అడ్డుపడుతోందని విమర్శించారు. పేపర్ లీక్ అంశంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్టు వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు.

ఢిల్లీ అష్టదిగ్బంధనం

- మెట్రో స్టేషన్ల మూసివేత
- సెంట్రల్ ఢిల్లీలో మొబైల్ ఇంటర్నెట్ బంద్
- అడుగడుగునా భద్రతాదళాలు, బారికేడ్లు
- ఆంక్షలతో ఇబ్బందుల్లో ఢిల్లీ వాసులు.. క్యాబ్‌లు బుక్ చేసుకోలేని, డిజిటల్ పేమెంట్లు చేయలేని పరిస్థితి
- ఆలజడి రేపటానికి బీజేపీ కుట్రలు: అభిజిత్ దీప్కే

న్యూఢిల్లీ, జూలై 23 : మీడియా టుడే
దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసన కొనసాగుతోంది. గురువారం భారీ ఎత్తున యువత తరలివచ్చింది. ఢిల్లీ నలుమూలల నుంచేగాక దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా యువతీ యువకులు స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారు. దీంతో కేంద్రప్రభుత్వం భద్రతా చర్యలను మరింత తీవ్రతరం చేసింది. ప్రదర్శన స్థలం వద్ద భారీ ఎత్తున కేంద్ర బలగాలను మోహరించడమే కాక అడుగడుగునా బారికేడ్లను పలు వరసల్లో ఏర్పాటు చేశారు. పార్లమెంటుకు దారి తీసే పలు మార్గాల్లోనూ బారికేడ్లను నెలకొల్పారు. జంతర్‌మంతర్‌కు యువత రాకను అడ్డుకోవటానికి ఢిల్లీలోని 16 మెట్రోస్టేషన్లను మూసివేశారు. ఆయా స్టేషన్ల వద్ద బలగాలను మోహరించారు. ఫలితంగా నిత్యం రాకపోకలు సాగించే లక్షలాది మంది ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాయంత్రం వేళ మూడు స్టేషన్లను మాత్రం తెరిచారు. మిగిలిన వాటిని మూసే ఉంచారు.

సైన్యాన్ని దించండి..

- పిటిషనర్ భూమికి రక్షణ కల్పించండి
- హైడ్రా కమిషనరొస్తే బ్యారెక్‌లో పడేయండి
- ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కోల్పోయాం
- పదే పదే కోర్టు ధిక్కరణ అలవాటైపోయింది
- రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు ఆగ్రహం
- ఏజీ విజ్ఞప్తితో అమలు ఒకరోజు వాయిదా

హైదరాబాద్, జూలై 23 : మీడియా టుడే
శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ భూముల వ్యవహారంలో హైడ్రా అనుసరిస్తున్న వైఖరి పట్ల గురువారం హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్ కంపెనీకి చెందిన మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల ప్రైవేటు పట్టా భూమిలోకి వెళ్లరాదన్న ఉత్తర్వులను మరోసారి ఉల్లంఘించడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీరును హైకోర్టు తప్పుపట్టింది. ఈ భూమిలోకి వెళ్లరాదన్న హైకోర్టు ఉత్తర్వులను హైడ్రా ఉల్లంఘించడంతో ఏకంగా మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయి. హైకోర్టు ఆదేశం మేరకు ఈ నెల 20న హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రత్యక్షంగా హైకోర్టు ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. రంగనాథ్ హాజరైన తర్వాత కూడా తమ భూముల్లోకి హైడ్రా అధికారులు ప్రవేశించారని, ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళుతుందని, అప్పటిదాకా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరించారని పేర్కొంటూ పిటిషనర్ కంపెనీ గురువారం మరోసారి హైకోర్టును ఆశ్రయించింది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కోర్టు ధిక్కరణ పిటిషన్లకు అదనంగా మరో అప్లికేషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. "ఆ భూముల్లోకి ప్రవేశించబోమని స్వయంగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు అండర్‌టేకింగ్ ఇచ్చారు. అడ్వకేట్ జనరల్ హామీ ఇచ్చిన తర్వాత కూడా హైడ్రా దుస్సాహసానికి పాల్పడుతూ మళ్లీ ఆ భూమిలోకి ప్రవేశించడం అక్రమం. పదే పదే కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారు. ఏజీ ఇచ్చిన హామీ సైతం ఉల్లంఘించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలపై మేం విశ్వాసం కోల్పోయాం.

KLRను కలిసిన నూతన కాంగ్రెస్ అధ్యక్షులు SI పై కీలక దిశానిర్దేశం

బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ , జూలై 23 (న్యూస్):
మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని (KLR) తుక్కుగూడ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులను సన్మానించిన కిచ్చెన్న లక్ష్మారెడ్డి, పార్టీ బలోపేతానికి అందరూ విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఆశావహులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కూడా తగిన బాధ్యతలు కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (ూ×=) కార్యక్రమంలో కాంగ్రెస్ ఓట్లు గల్లంతు కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి అర్హ ఓటరు జాబితాలో ఉండేలా దీూలు, దీూలతో సమన్వయం చేసుకుని వందశాతం నమోదు పూర్తి చేయాలని నూతన అధ్యక్షులకు సూచించారు. వచ్చే +నవీజ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కాలనీలు, డివిజన్లలో ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని, అర్హులందరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఖూ= సూచించారు. ఆగస్టు 3 వరకు ూ×= కార్యక్రమాన్ని ఎన్నికల ప్రచారం తరహాలో చేపట్టి విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులు, దీూలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలు, డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

హైడ్రా ప్రజావాణికి 47 ఫిర్యాదులు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 23:
ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని.. రహదారుల ఆక్రమణలను తొలగించాలని హైడ్రా ప్రజావాణిలో పలువురు కోరారు. పార్కుల స్థలాలు, చెరువులు, ప్రజా రహదారులు, ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఆక్రమణలు తొలగించడంలో హైడ్రా వేగంగా, పారదర్శకంగా వ్యవహరిస్తోందని.. మా ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ భూములు కాపాడి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా రక్షించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని సర్వే నంబర్లు 4, 5, 8, 9, 10, 41లో ఉన్న 26 ఎకరాల 16 గుంటల విలువైన ప్రభుత్వ భూమిపై అక్రమ లావాదేవీలు, రెవెన్యూ రికార్డుల ఫోర్జరీ, ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. లావోని పట్టా భూములు చట్టపరంగా బదిలీ చేయరానివని, అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిగాయని ఫిర్యాదులో ఆరోపించారు. నిర్మాణ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని, ప్రభుత్వ భూమిని రక్షించాలని, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు. ఇలా హైడ్రా ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు రాగా హైడ్రా కమిషనర్ నేరుగా పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులు అప్పగించారు.

ఫిర్యాదులు ఇలా:
మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా: కీసర మండలం దైరా గ్రామంలోని సర్వే నంబర్ 181 ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫామ్‌హౌస్/గెస్ట్‌హౌస్ నిర్మించారని అక్కడి వారు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు 177, 178కు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను చూపిస్తూ, వాస్తవానికి సర్వే నంబర్ 181 ప్రభుత్వ భూమిలో సుమారు 815 చదరపు గజాల మేర అక్రమ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మరో 1,800 చదరపు గజాల ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఫిర్యాదుదారు కోరారు. రంగారెడ్డి జిల్లా: గగన్‌పహాడ్ పరిధిలోని ములగను లేక్ (పెద్ద చెరువు), మామిడికుంట చెరువు, అవ్వ చెరువు, బ్రాహ్మణ చెరువులలో జరిగిన ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు, భూ ఆక్రమణలు జరిగాయని ఆరోపించారు. ములగను లేక్, మామిడికుంట చెరువుల పరిధిలో ప్రభుత్వ భూములను ఆక్రమించి ఫెన్సింగ్‌లు, నిర్మాణాలు చేపట్టినట్లు, అవ్వ చెరువులో కూడా సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి చెరువుల హద్దులను గుర్తించాలని కోరారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా: బాచుపల్లి మండలం, నిజాంపేట్లో లేక్ వ్యూ అపార్ట్‌మెంట్ రిటైనింగ్ వాల్‌ను తుర్క చెరువు ఖీూ పరిధిలో ఉన్నట్లు గుర్తించారని అపార్ట్‌మెంట్ వాసులు తెలిపారు. ఆ రిటైనింగ్ వాల్‌ను తొలగిస్తే 60 కుటుంబాలు నివసిస్తున్న అపార్ట్‌మెంట్ భవిష్యత్తులో ప్రమాదంలో పడే అవకాశం ఉందని, కాబట్టి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు హైడ్రా ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా: ఘట్‌కేసర్ మండలం, పోచారం

(ముత్తవెల్లిగూడ)లోని సర్వే నెం. 82, 83లో ప్రభుత్వ రహదారిపై అక్రమ నిర్మాణం చేపట్టారని బాధితులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ హైకోర్టు, కీసర ఆర్డీవో ఆదేశాలు అమల్లో ఉన్నప్పటికీ 21 అడుగుల ప్రభుత్వ రహదారిని ఆక్రమించారని పేర్కొంటూ వెంటనే ఆక్రమణ తొలగించి రహదారిని యథాతథంగా పునరుద్ధరించాలని కోరారు. బొడుప్పల్ మున్సిపాలిటీ: మేడిపల్లి మండలం, బొల్లిగూడెం పరిధిలోని బాలచిత్తారీ నగర్లో సర్వే నంబర్లు 57, 58, 59లో పార్కు స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని బాలచిత్తారీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఇప్పటికే నిర్మాణాలు వెలిసినప్పటికీ ప్రస్తుతం మరిన్ని అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, పార్కు స్థలాన్ని పరిరక్షించి ఆక్రమణలను తొలగించాలని కోరారు. బొడుప్పల్ మున్సిపాలిటీ: చెంగిచెర్లలోని క్రెసెంట్ నగర్లో పార్కు స్థలం, ప్రజా రహదారులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని క్రెసెంట్ నగర్ ఈసీఐఎల్ ఎంప్లాయీస్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను ఆక్రమణల నుంచి కాపాడి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు మూడో వారానికి చెరువులు సిద్ధం కావాలి

అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 23:
మాధాపూర్, ఐటీ కారిడార్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువు అభివృద్ధి పనులను ఆగస్టు నెల 3వ వారానికి పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. వర్షం నీరు నేరుగా చెరువులోకి చేరేలా ఇన్‌లెట్లను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ రెండు చెరువుల పునరుద్ధరణ పనులను హైడ్రా కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు చుట్టూ పాత్‌వే నిర్మాణంతో పాటు.. ప్రధాన గేట్ల ఏర్పాటును చూశారు. వరద కట్టడి, భూగర్భ జలాల వృద్ధితో పాటు.. ఒక చెరువు వల్ల సమకూరే ప్రయోజనాలన్నీ ప్రజలకు తెలిసి వచ్చేలా చెరువులను అభివృద్ధి చేయాలన్నారు. కబ్జాలకు గురై 16.4 ఎకరాలకు పరిమితమైన సున్నంచెరువును ఆక్రమణలను తొలగించి 30.5 ఎకరాలకు హైడ్రా విస్తరించిన విషయం విధితమే. తమ్మిడికుంట కూడా 16.2 ఎకరాలకు పరిమితమవ్వగా.. 29.3 ఎకరాలకు విస్తరించి అభివృద్ధి పనులను హైడ్రా చేపడుతోంది. చెరువుల చుట్టూ బలమైన బండ్ ఏర్పాటుతో పాటు.. చుట్టూ విశాలమైన పాత్‌వే నిర్మాణం చేపట్టాలని హైడ్రా కమిషనర్ సూచించారు. చెరువుల చెంత పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియాలు ఏర్పాటు చేయాలన్నారు. చెరువులోకి వరద నీరు సులభంగా చేరేలా ఇన్‌లెట్లు, చెరువు నిండిన తర్వాత బయటకు వెళ్లేలా ఔట్‌లెట్లు అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు చెంత వరదకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లుండాలన్నారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా ఎస్‌టీపీల నిర్మాణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. చెరువు పరిసరాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఆగస్టు మూడో వారానికి ఈ రెండు చెరువుల ప్రారంభానికి సిద్ధం చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు. హైడ్రా అసెట్ ప్రొటెక్షన్ విభాగం అడిషనల్ కమిషనర్ శ్రీ డి. ఆనంద్‌కుమార్, ఏసీపీ తిరుమల్,

చెరువు పనులను పర్యవేక్షిస్తున్న విమోస్ టెక్నోక్రాట్స్ యజమాని శ్రీ యూనస్‌తో పాటు పలువురు అధికారులు హైడ్రా కమిషనర్ వెంట ఉన్నారు.

పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన ట్రాఫిక్ ఎస్ఐ

జగిత్యాల మీడియా టుడే- జూలై 23

జగిత్యాల పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేయడం వలన జగిత్యాల పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు.. అంతేకాకుండా ప్రమాదాల బారిన కూడా పడుతున్నారు.. వీటన్నిటికీ స్వస్తి పలకాలని భావించిన పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారితో చేస్తున్న వారితో మాట్లాడి రోడ్డుపై వస్తువులు పెడుతూ వ్యాపారం చేయడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.. రోడ్డు ఇరుకుగా మారడం వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.. అసలే పట్టణం జిల్లా కేంద్రంగా మారింది వివిధ రకాల పనుల కోసం జిల్లాలోని నలుమూలల నుండి ప్రజలు పట్టణానికి వస్తున్నారు. పట్టణ వాసులతోనే కాకుండా వచ్చిపోయే వారితో కూడా ట్రాఫిక్ పెరుగుతుంది.. కావున వ్యాపారస్తులు సహకరించాలని వారికి సూచించారు.. ఇలా ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉంది మరియు ప్రమాదాలు కూడా నివారించవచ్చు. .. అందువలన ఎవరు కూడా రోడ్డును ఆక్రమించి వ్యాపారం నిర్వహించకూడదని కావున రోడ్డుపై కాకుండా వెనక్కి జరిగి వస్తువులు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని సూచించారు.. అందుకు సానుకూలంగా స్పందించిన అనేక రకాల వ్యాపారస్తులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ స్వచ్ఛందంగా తమ యొక్క వ్యాపార సామాగ్రిని వెనక్కి పెట్టుకోవడం జరిగింది. ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ స్వచ్ఛందంగా తమ వ్యాపార సామాగ్రిని వ్యాపారస్తులు పెట్టుకొని మద్దతు తెలపడం పట్ల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ను జగిత్యాల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు

నర్సంపేట--మహబూబాబాద్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఢీకొన్న బైక్.. యువకుడికి తీవ్ర గాయాలు

108 సేవలతో యువకుడికి సకాలంలో వైద్యం

ఈఎంటి రవి, పైలట్ నాగరాజుకు అభినందనలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 23(మీడియా టుడే న్యూస్)
నర్సంపేట--మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీని బైక్ ఢీకొనడంతో బైక్‌పై నర్సంపేటకు వెళ్తున్న కడెం మోహన్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న వారు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటి పాలడుగుల రవి, పైలట్ నాగరాజు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చేశారు. సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడేలా చర్యలు తీసుకున్న 108 సిబ్బంది సేవలను యువకుడి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

అసెంబ్లీని పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో తీర్చిదిద్దేలా భవనం లోపల సమూల మార్పులు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 23:

చారిత్రక ప్రాధాన్యం కలిగిన తెలంగాణ శాసనసభ భవనంలో మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వసతులు కల్పించే లక్ష్యంతో జరుగుతున్న మరమ్మతు, పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రాంగణమంతా తిరిగి పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని,నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. శాసనసభకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు సందర్శకులకు ఆధునిక అవసరాలకు తగినట్లు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందుబాటులోకి తీసుకరావాలి అని అన్నారు. అసెంబ్లీని పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో తీర్చిదిద్దేందుకు మరియు భవనం లోపల సమూల మార్పులు, మంత్రుల ఛాంబర్ల పునర్వ్యవస్థీకరణ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

AICC తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుగుణ రెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్), జూలై 23 (న్యూస్):

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ గారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుగుణ రెడ్డి గారు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీనాక్షి నటరాజన్ గారు అందిస్తున్న నాయకత్వం, మార్గదర్శకత్వం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆమె సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా మీనాక్షి నటరాజన్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

SIR ప్రక్రియలో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమం

- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సామిడి గోపాల్ రెడ్డి

బాలాపూర్, జూలై 23 (న్యూస్):

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి హిల్స్ డివిజన్–58 పరిధిలోని లెనిన్‌నగర్‌లో ఉన్న లేజెమ్ స్కూల్ పోలింగ్ కేంద్రాలు నెం. 197, 199, 200లను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ూజజ) రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దీూలు నక్క బాలకృష్ణ, ఆలేటి గిరిబాబు, మిర్యాల ప్రసాద్తో పాటు జెటావత్ రవినాయక్, మాదరి శ్రీనివాస్, సామిడి చరణ్ రెడ్డి, వరి కుప్పల శివ, గడి వేముల కృష్ణ, టిట్ల కృష్ణ, గుడేటి నర్సింహా, కేతావత్ చిన్న మరియు దీూలతో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడం, ఇప్పటికే నింపిన ఫారాలను స్వీకరించడం వంటి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకుని, అవసరమైన సవరణలు చేసుకోవాలని, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సామిడి గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా త్రిపురారంలో నిరసన కార్యక్రమం

త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్

గురువారం నాడు త్రిపురారం మండల కేంద్రంలో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి అక్రమ అరెస్టుకు నిరసనగా మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపటట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయటం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ గారు,మాజీ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి గారు,కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ మార్కెట్ చేర్మెన్ మర్ల చంద్రారెడ్డి గారు,మైలరశెట్టి సైదయ్య గారు,నరోత్తమ్ రెడ్డి గారు,కసిరెడ్డి నరేష్ గారు,అంబటి రాము గారు,అంబటి సోమయ్య గారు,శ్యామ్ సుందర్ రెడ్డి గారు,అవిరెండ్ల వీరయ్య గారు,కొండ భాస్కర్ గారు,రాంచంద్రయ్య గారు,నజీమ్ గారు, వంకుడోతు పాండు గారు,బొల్లం వెంకటేశ్వర్లు గారు, పద్మ గారు వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

నాగారంలో KLR ఆకస్మిక పర్యటన SIR కార్యక్రమం పరిశీలన

బాలాపూర్ , జూలై 23 (న్యూస్):

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) గురువారం ఉదయం మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆగస్టు 3తో ముగియనున్న ూ×= కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించిన ఖూ=, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా దీూలు, దీూలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫారమ్‌లు అందాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని, పట్టణాల్లో నివసిస్తున్న వారు, గ్రామంలో మరణించిన వారి వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అధికార యంత్రాంగం, కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. పర్యటన సందర్భంగా నాగారం గ్రామ ప్రజలు రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఖూ= దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత =ుదీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు,గ్రామ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు ఏఐసిసి పిసిసి పిలుపుమేరకు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో ధర్నా మరియు రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందడి అనంత రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి వల్ల నీట్ పరీక్ష పత్రం లీక్ జరిగిందని సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని చాలామంది విద్యార్థులు భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ నిరసన తెలియజేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని తెలిపారు. దేశ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం స్ఫూర్తిని దెబ్బతీయడం లాంటిదని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజాపతినిధులు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు పాల్గొన్నారు.

ఆగస్టు 9న భువనగిరి జిల్లా కేంద్రంలో అమరుల యాదిలో బస్సు యాత్ర ప్రదర్శన సభను జయప్రదం చేయండి

కల్లు గీత కార్మిక సంఘం భువనగిరి మండల అధ్యక్షులు రాంపల్లి సోములు గౌడ్

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ ఇప్పుడు వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పునరంకితం సంఘం నాయకులు గీత కార్మికులు కావడానికి ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18న హైదరాబాదులో పాపన్న జయంతిన ముగుస్తున్న ఈ యాత్ర ఆగస్టు 9న భువనగిరి పట్టణ కేంద్రంకు విచ్చేస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున ప్రదర్శన వినాయక చౌరస్తా వద్ద సభ కార్యక్రమాన్ని కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాంపల్లి సోముల గౌడ్ గీత కార్మికులను కోరారు.తేదీ.23.07.2026 రోజున భువనగిరి పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి మచ్చ భాస్కర్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో అమరులు యాదిలో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి జరిగిన సమావేశంలో పాల్గొని రాంపల్లి సోములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది గీత కార్మికులు వృత్తిలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తిని ఈ వృత్తి రక్షణకు కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడం వృత్తిలో ప్రమాదానికి గురై ఎక్స్ గ్రేషియా మంజూరై గీత కార్మికులకు రావలసిన డబ్బులను విడుదల చేయకపోవడం గీత కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో కల్లుగీత కార్మికులకు అనేక రకమైన వాగ్దానాలు ఇచ్చిందని ఇప్పటివరకు వాటిని అమలు చేసిన పరిస్థితి లేదని అందుకే కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గతంలో సంఘం నాయకత్వన జరిగిన పోరాటాల వల్ల అనేక హక్కులను సాధించుకున్న చరిత్ర కల్లు గీత కార్మికులదని ఇప్పుడు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలను ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెస్తానే తమ సమస్యల పరిష్కారం అవుతాయని అందుకు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులలో చైతన్యం తీసుకురావడానికి ఈ బస్సు యాత్ర ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ బస్సు యాత్ర ఆగస్టు 9న యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తుందని జిల్లాకు వచ్చిన సందర్భంలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం తెలిపి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అశోక్,జిల్లా కమిటీ సభ్యులు మట్ట బాలరాజు,రంగ కొండల్,గడ్డమీద సోములు, గడ్డమీది చంద్రయ్య,ఎడ్ల రాంబాబు,రాంపల్లి చంద్రయ్య, మెరుగు సతీష్ నేలపట్ల ఆంజనేయులు,దంతూరి వెంకటేష్,పుట్ట నరసింహ,కళ్లెం భూపాల్,నాలపట్ల రాజు, రంగస్వామి,కట్కూరి దశరథ, గంధ మల్ల భాస్కర్, భోయిని నరసింహ,మచ్చ బాలకృష్ణ, జోగు కిష్టయ్య,భీమ గాని శంకర్,కొలిపాక వెంకటేష్, బత్తిని సోమయ్య,బత్తిని కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఏజిఆర్ కాలనీలో పర్యటించిన బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు

అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి: శ్రీరాములు

బాలాపూర్, జూలై 23 (న్యూస్):
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని ఏ.జి.ఆర్ కాలనీలో నెలకొన్న రహదారి, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పాల్గొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు, బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన శ్రీరాములు, స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఎన్నిసార్లు అధికారులకు వినతులు అందజేసినా స్పందన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏ.జి.ఆర్ కాలనీలో ప్రధాన రహదారి, డ్రైనేజీ సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ప్రజలు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్యల పరిష్కారంలో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బీజేపీ అధ్యక్షుడు రామిడి వీరకర్ణరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగు రామిరెడ్డి, సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవారు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్‌రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు శూరకర్ణరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు లాల సందీప్, విజేందర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

దాతల సాయాన్ని భద్రపరిచి... ఎనిమిదేళ్ల తర్వాత యువతికి రూ.92,150 అందజేత

ప్రెస్ క్లబ్ వేదికగా ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ అందించిన సామాజిక సేవకురాలు, పాత్రికేయురాలు నమిలకొండ సాకేత

జగిత్యాల మీడియా టుడే జూలై 23
దాతల నుంచి వచ్చిన ప్రతి రూపాయి సద్వినియోగం అయితే అది ఒక నిరుపేద కుటుంబానికి జీవితాంతం అండగా నిలుస్తుందని నిరూపించే హృదయాన్ని కదిలించే సంఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌కు చెందిన నిరుపేద యువతి ఐలేని లక్ష్మి కుటుంబం 2018 సంవత్సరంలో తీవ్ర విషాదాన్ని ఎదుర్కొంది. ఆమె అక్క జోష్న అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా కుటుంబం వద్ద డబ్బులు లేని దుస్థితి నెలకొంది. ఈ విషయం స్థానిక మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో సామాజిక సేవకురాలు, పాత్రికేయురాలు నమిలకొండ సాకేత స్పందించారు.తోటి పాత్రికేయుడు మహేష్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్న సాకేత, ప్రముఖ దాతలు అడ్వకేట్ మదన్‌మోహన్, ఎస్‌కేఆర్ కన్స్ట్రక్షన్స్ ఇంజనీర్ శేఖర్ తదితరుల సహకారంతో అనేక మంది దాతలను సమీకరించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అయితే, దాతలు అందించిన మొత్తాన్ని తక్షణ అవసరాలకు పూర్తిగా ఖర్చు చేయకుండా, భవిష్యత్తులో చిన్నారి లక్ష్మికి ఉపయోగపడేలా ఆలోచించి, అప్పట్లో మైనర్‌గా ఉన్న ఆమె పేరుపై రూ.49,000లను ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఎనిమిదేళ్లపాటు ఆ డిపాజిట్‌ను భద్రంగా కొనసాగించగా, 2026లో బాండ్ మెచ్యూరిటీతో ఆ మొత్తం రూ.92,150లకు చేరింది.ఈ నేపథ్యంలో ప్రస్తుతం లక్ష్మి మేజర్ కావడంతో, ఆమె భవిష్యత్తు ముఖ్యంగా వివాహ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మీడియా సమక్షంలో ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్‌ను ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా నమిలకొండ సాకేత మాట్లాడుతూ, దాతలు నమ్మకంతో అందించిన ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా ఎనిమిదేళ్లపాటు భద్రపరిచి, సరైన సమయంలో లబ్ధిదారురాలికి అందించడం తన బాధ్యతగా భావించానని తెలిపారు. సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే

ఉందని, దాతల సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు, సహకరించిన దాతలకు, కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

వనపర్తి జిల్లా గణపురం మండలంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విస్తృత పర్యటన

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
రమేష్ రెడ్డి జూలై 23
ఒక్క ఓటరూ జాబితా నుండి తొలిగిపోకూడదు.ఆగస్టు 3 వరకు"సర్"ప్రక్రియలోశ్రేణులునిమగ్నం కావాలి.ఘనపూర్ మండలంలో మాజీ మంత్రి విస్తృత పర్యటన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ రోజు ఖిల్లా ఘనపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి బి.ఎల్.ఓ,బి.ఎల్.ఏలను అప్రమత్తం చేస్తూ,నాయకులు, కార్యకర్తలు ఆగస్టు3 వరకు కొనసాగే సర్ ప్రక్రియలో విధిగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ఒక్క ఓటర్ కూడా జాబితా నుండి తొలిగిపోకూడదు అని అదేసమయంలో డూప్లికేట్ ఓట్లు,అనర్హుల ఓట్లు జాబితాలో ఉండకుండా జాగ్రత్తపడాలని సూచించారుసెంట్ పర్సంటేజ్(100శాతం)ఆన్‌లైన్‌చేసినసిబ్బందికి సన్మానం. తీర్మలాయపల్లి, ఆగారం గ్రామాలలో "సర్"ఓటర్ జాబితా సవరణ 100కు 100 శాతం పూర్తి చేసి ఆన్ లైన్ చేసిన బి.ఎల్.ఓ భద్రయ్య,బి.ఎల్.ఏ తిరుమలేశ్ మరియు బి.ఎల్.ఓ సమీనా బేగం,బి. ఎల్.ఏ అజయ్ నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు తిరుమలాయపల్లి, ఆగారం గ్రామాలను ఆదర్శంగా తీసుకొని గడువులోపు ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కమాలొద్దినపూర్ ,వెంకటాంపల్లి,మానాజీపేట గ్రామాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పర్యటించి సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.నిజం నిత్యం నిన్ను కాపాడుతుంది.విద్యార్థులతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడారు సర్ ప్రక్రియను పరిశీలిస్తూ కమాలుద్దినపూర్ గ్రామ పాఠశాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని నిజం మాట్లాడితే ధర్మం మిమ్మల్ని కాపాడుతుందని హితబోధ చేశారు.ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు,నీతి నిజాయితీ,సేవాతత్పరత బోధించాలని సూచించారు. నిరంజన్ రెడ్డి వెంట లక్ష్మారెడ్డి, రాళ్ళ.కృష్ణయ్య,బాలిశ్వర్ రెడ్డి, పురేందర్,వెంకట్ రెడ్డి,ప్రతాప్ తదితరులు ఉన్నారు.

నీట్ ఎగ్జామ్ పేపరు లీక్ పై యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,బీర్ల అయిలయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి అగ్ర నాయకులను ఈడ్చుకెళ్తూ కూడా రోడ్లపై 'మ్యాన్హాండ్లింగ్' చేశారని, మహిళా కానిస్టేబుళ్లతో ప్రియాంక గాంధీని నెట్టి వేయించడం బీజేపీ అరాచక పాలనకు పరాకాష్ట అని విమర్శించారు.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డుపై మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి బైటాయించి నిరసన ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్లలో ఎన్డీఏ ఆధ్వర్యంలో దాదాపు 150కి పైగా ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని మంత్రి ఆరోపించారు. సరైన న్యాయం జరగక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రధాని నరేంద్ర మోదీకి కనపడకపోవడం శోచనీయమన్నారు. నేడు కోట్లాది మంది విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్న మోదీ ప్రభుత్వం స్పందించకపోవడం, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు.ప్రధాని మోదీ వెంటనే స్పందించి రద్దు చేయాలని, పారదర్శకంగా కొత్త సంస్థ ద్వారా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కేంద్రంలోఅధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి మాట్లాడారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా క్వశ్చన్ పేపర్ల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర

విద్యాశాఖ మంత్రిని వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, నిరుద్యోగులు తమ భవిష్యత్తు కోసం చేపట్టిన ధర్నాపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని మంత్రి మండిపడ్డారు. లాఠీఛార్జ్ చేసి తలలు పగిలేలా, కాళ్లు చేతులు విరిగేలా కొట్టడం దారుణమన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వర్షధార పంటల సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
రమేష్ రెడ్డి జూలై 23
ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు సన్నద్ధత చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ పెబ్బేరు మండలంలోని శాఖాపురం (వై) గ్రామం, శ్రీరంగాపూర్ మండలంలోని శ్రీరంగాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన ఎల్‌నినో అవగాహన మరియు సన్నద్ధత కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వర్షధార పంటల సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు వరి, చెరకు వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును తగ్గించి, ఆరుతడి పంటలు మరియు ఆయిల్ పామ్ తోటల సాగు వైపు మళ్లాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా తాగునీటి నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వనరుల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల్లో ఎల్‌నినో ప్రభావంపై విస్తృత అవగాహన కల్పిస్తూ, ముందస్తు చర్యలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.అలాగే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి, వ్యవసాయ అధికారులు, ఆయా మండలాల ఎంపీడీఓలు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), గ్రామ సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇమ్మడి దశరథ గుప్తా సారధ్యంలో గుండాలలో రాస్తారోకోలు ధర్నాలు

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాలనుసారం గుండాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం చేసిన నీట్ పేపర్ లీకేజ్ సందర్భంగా పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు అన్యాయం జరిగిందని పేద విద్యార్థుల పక్షాన మొన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లోక్సభ ప్రతిపక్ష నాయకులు భావి భారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ఆధ్వర్యంలో పేపర్ లీకేజ్ కి కారకులైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించి, భావి భారత పౌరుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దింపాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి ముందు ధర్నాకు దిగిన సందర్భంగా వారిని అక్రమంగా అరెస్టు చేసినందుకు గాను గురువారం రోజు గుండాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా సారాధ్యంలో వారికి సంఘీభావంగా పెద్ద ఎత్తున రాస్తారోకోలు ధర్నాలు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పొడిచెట్టి వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొడపర్తి భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ రెడ్డి, చేనేత సహకార సంగం చైర్మన్ చిందం ప్రకాష్, పిఎసిఎస్ డైరెక్టర్లు సోమన్న, నారాయణ, యాదగిరి, బిక్షపతి, మంజుల మరియు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీపీ హరిత దేవి, సంగి వేణుగోపాల్ యాదవ్, మాజీ సర్పంచులు, తుమ్మ డెన్నిస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజరత్నం, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

"రహదారులు గుంతలమయం హామీలు గాలిమయం ఇదేనా కాంగ్రెస్ పాలన?"

ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ప్రజలకు సమాధానం చెప్పాలి: బీజేపీ

మీడియా టుడే, జూలై 23/ఆలేరు ఆర్సీ:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా మోత్కూరు మండలం, మోత్కూరు మున్సిపాలిటీలో అభివృద్ధి అనే మాట కాగితాలకే పరిమితమైందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా గాలికొదిలేశారని బీజేపీ రాష్ట్ర నాయకులు, మోత్కూరు ప్రభారి దండు శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ప్రజల ముందుకు వచ్చి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.– 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఎక్కడ?– బస్ డిపో ఎక్కడ?– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎక్కడ?– మోత్కూరు బీకేరు వాగుపై డబుల్ రోడ్డు బ్రిడ్జి ఎక్కడ?– రాజీవ్ యువ వికాసం హామీ ఏమైంది?– కొత్త సామాజిక భద్రత పెన్షన్లు ఎక్కడ?– వితంతు పెన్షన్లు ఎక్కడ? దివ్యాంగుల పెన్షన్లు ఎక్కడ?ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ముఖ్యంగా మోత్కూరు––రాజన్నగూడెం, మోత్కూరు––దత్తప్పగూడెం, అలాగే సదర్శాపురం నుంచి జాతీయ రహదారి (చీన–930ూ)ను కలిపే ప్రధాన రహదారులు చిన్నపాటి వర్షానికే గుంతలమయమై ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రహదారులపై రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, రోగులు, అత్యవసర సేవల వాహనాలు, బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ భావజాలంలో పాలన అంటే హామీలు కాదు అమలు, ప్రకటనలు కాదు పనులు, రాజకీయాలు కాదు ప్రజాసేవ అని పేర్కొన్నారు. కానీ మోత్కూరులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించి అభివృద్ధిని నిలిపివేసిందని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రహదారులను వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మోత్కూరు బీకేరు వాగుపై డబుల్ రోడ్డు బ్రిడ్జి వంటి కీలక అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి, వాటి పూర్తి కోసం స్పష్టమైన కాలపట్టికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వం, సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గౌరీ శ్రీనివాస్ గుప్తా, యాదగిరిరావు, తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

పెళ్లిని వ్యాపారంగా మార్చిన యువతా మేల్కోండి!

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
పెళ్లిని వ్యాపారంగా మార్చిన యువతా మేల్కోండి!లేదంటే ఒంటరితనమే మీకు మీరు వేసుకునే శిక్ష అవుతుంది!!ఈ రోజుల్లో మూడు పదుల వయసు దాటిన యువతి యువకులకు పెళ్లి ఎందుకు కావడం లేదు?ఎందుకు మూడు పదుల వయసు దాటినా ఏ ఒక్క సంబంధం కుదరడం లేదు? దానికి కారణం దేవుడు కాదు! జాతకం కాదు, సమాజం కాదు!! మీ అత్యాశ, మీ అహంకారం, మీ వ్యాపార దృష్టి!!! మొదట అబ్బాయిల సంగతి చూద్దాం రండి... అబ్బాయిల కోరికల చిట్టా కాదు! కాదు పెళ్ళి అనే వ్యాపారంలో కోరుకునే లాభాల చిట్టా .. అమ్మాయి అందంగా ఉండాలి ఉద్యోగం చేయాలి, పెద్ద పెద్ద చదువులు చదివి ఉండాలి, లక్షలకు లక్షలు కట్నం తీసుకురావాలి,బంగారం,ఆస్తి కూడా ఉండాలి.అంటే ఏమిటి?అసలు మీకు భార్య కావాలా?లేదా అందం ం జీతం ం కట్నం ం ఆస్తి అనే ప్యాకేజీ కావాలా?మీకు మీ జీవితాన్ని నడిపే శక్తి లేదా? మీ అసమర్థతను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఒక అమ్మాయి డబ్బు కావాలా?ఇప్పుడు అమ్మాయిల సంగతి కూడా చెప్పాలి.. ఈరోజుల్లో అమ్మాయిలు ఏం తక్కువ కాదు రెండు ఆకులు ఎక్కువనే చదివారు అబ్బాయిలకంటే! అబ్బాయి అందంగా ఉండాలి.నెలకు లక్ష రూపాయలు సంపాదించాలి, అత్తమామల దగ్గర ఉండకూడదు, పెళ్లైన వెంటనే వేరు కాపురం పెట్టాలి. పెద్ద పెద్ద ఆస్తులు ఉండాలి. అంటే ఏమిటి? మీకు భర్త కావాలా? లేదా రెడి మేడ్ లైఫ్ ప్యాకేజ్ కావాలా? ఇద్దరూ కలిసి పెళ్లిని.. బజార్‌లో అమ్మే సరుకులా మార్చేశారు. "ఇది సరిపోలేదు" "అది ఇంకా బెటర్ వస్తుంది" "ఇంకొంచెం ఆగితే మంచి మ్యాచ్ దొరుకుతుంది"అంటూ వయసు పెరిగిపోతుంది. సంబంధాలు తగ్గిపోతాయి. చివరికి మిగిలేది ఒంటరితనం! మూడు పదులు దాటాక అకస్మాత్తుగా బుద్ధి వస్తుంది. "అయ్యో... నేను చాలా ఎక్కువగా ఆశించానేమో" "అయ్యో... మంచి సంబంధాలు వదులుకున్నానేమో" అప్పటికే ఆలస్యం. అప్పుడు చేసుకోవాలన్నా మీకు ముందుకు వచ్చే వాళ్లు ఉండరు. మీరు మీ షరతులు తగ్గించుకున్నా అప్పుడు మిమ్మల్ని నమ్మే వాళ్లు, మిమ్మల్ని చేసుకునేవాళ్ళు ఎవరూ ఉండరు! "ఎందుకు ఇంత లేట్?" అనే ప్రశ్న మిగులుతుంది. ఇదే జీవిత సత్యం!! పెళ్లి అనేది జీతాల పోటీ కాదు! అందాల ప్రదర్శన కాదు!! ఆస్తుల లెక్క కాదు!!పెళ్లి అనేది ఇద్దరూ కలిసి ఎదగడానికి, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి జీవితాన్ని పంచుకోవడానికి..!ఓ యువతా...ఈరోజు మీకు ఉన్న ఎంపికలు రేపు ఉండవు.అత్యాశను ప్రేమ అనుకుంటే చివరికి మిగిలేది పశ్చాత్తాపమే. ఇప్పటికైనా గుర్తు పెట్టుకోండి. పర్ఫెక్ట్ మనిషి ఉండడు! పర్ఫెక్ట్ ప్యాకేజ్ అనేది మాయ!! మంచి మనసు,అర్థం చేసుకునే గుణమే నిజమైన సంపద!!!లేకపోతే మీరు పెళ్లిని వ్యాపారంగా చేసినందుకు జీవితం మిమ్మల్ని ఒంటరిగా నిలబెడుతుంది. గుర్తుపెట్టుకోండి.. మన అమ్మానాన్న ఎలా ఉన్నా మనకు నచ్చుతారు, మన తోబుట్టువులు ఎంత అందవికారంగా

ఉన్నా మనకి ఇబ్బంది అనిపించదు. కానీ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు మాత్రం ఇంత అందంగా ఉండాలి, అంత లావుఉండాలి, ఇంత పొడుగు ఉండాలి, ఇంతే వయసు ఉండాలి.ఇలా వంద క్వాలిఫికేషన్స్ చూస్తాం. ఇది చాలా తప్పండి..! అమ్మా నాన్నలు మనకెందుకు అందంగా కనిపిస్తారంటే.. అమ్మా నాన్నల మనసుని ప్రేమిస్తాం. కానీ జీవిత భాగస్వాముల శరీరాన్ని ప్రేమిస్తాం.అందుకే అందం అందం అని ఎగబడుతున్నాం. అందం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోండి..! మంచి మనసున్న వారు ఏకంకండి ప్లీజ్! అందం అందం అని పాకులాడితే, ఆస్తి ఆస్తి అనే ఎగబడితే, కట్నం కట్నం అని కోరికలు పెంచుకుంటూ పోతే శాలరీలనీ, ప్యాకేజీలని అత్యాశలకు పోతే .. చివరికి మీ ముఖం చూసే మనిషికూడా ఉండడు! మీ జీవితంలోకి వచ్చే జీవిత భాగస్వామి ఉండడు...ఇది వార్నింగ్ అనుకోండి, సలహా అనుకోండి!మీరేమనుకున్నా నా సందేశం ఇదే.

అమరుల యాదిలో గీతన్నల బస్సు యాత్రను జయప్రదం చేయండి

-కల్లుగీత కార్మిక సంఘం పిలుపు

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 23
:అమర వీరుల యాదిలో జరుగు గీతన్నల బస్సు యాత్రను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు పిలుపునిచ్చారు.గురువారం వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకమైన బస్సు యాత్రను జయప్రదం చేయండి రాష్ట్రంలో ఒక కోటి తాటి ఈత వృక్ష సంపదను ప్రకృతి మనకు ప్రసాదించింది వీటిపై గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు,గీత కార్మికుల ఉపాధిని మెరుగుపరచాలని అన్నారు వృత్తిలో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో మనకు ఇచ్చిన హామీలు పెన్షన్ 4000 రూపాయలు చెట్ల పెంపకానికి 5 ఎకరాల భూమి ప్రతి సొసైటీకి ఇవ్వాలని కోరారు కోటిపరాల పథకంలో కళ్ళు గీత సొసైటీలకు ఇచ్చిన భూములకు ఫినిషింగ్ నీటి సౌకర్యం కల్పించి తాటి ఈత ఖర్జూర చెట్లు నాటాలని అన్నారు.వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అందరూ వాడే విధంగా చైతన్యం కల్పించాలన్నారు, నీరాకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన రూపాయలు 25 కోట్లు సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేయాలని అన్నారు.నందనంలోని నీరా సెంటర్ను ప్రారంభించాలని ప్రతి జిల్లాలో తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని అన్నారు.అదేవిధంగా ఆగస్టు18 సర్వే పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండ్ పై విగ్రహం ప్రతిష్టించాలని అన్నారు,ఆగస్టు 9 వ తేదీన వలిగొండ మండలానికి వచ్చే బస్సు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం కార్యదర్శి పల్సం స్వామి రేకల లక్ష్మీనారాయణ లింగరాజు పల్లి సర్పంచ్ లింగస్వామి కొండూరు అంజయ్య పబ్బు స్వామి ధనంజయ శ్రీకాంత్ మారయ్య గోపాల్ మల్లేశం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు

కృషితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ . అభివృద్ధి పరుస్తా

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 23
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 291 షాపూర్ నగర్ డివిజన్‌లో రూ.18 లక్షల వ్యయంతో చేపట్టనున్న షాపూర్ మార్కెట్ నుంచి పోస్ట్ ఆఫీస్ రోడ్డు వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక.మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై.శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, వివిధ అభివృద్ధికార్యక్రమాల అమలుకు అవసరమైన నిధులను కేటాయిస్తున్నారని తెలిపారు.ౖ పజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున ్నాయని. పేర్కొన్నారూ. షాపూర్ నగర్ ప్రాంత ప్రజలకు ఈ సీసీ రోడ్డు

నిర్మాణం పూర్తయిన అనంతరం మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, అన్నారు.. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిల్ల శ్రీనివాస్,చౌడ శ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, బిల్లా శ్యామ్, శంకర్ రెడ్డి, సంపత్ గౌడ్, మల్లారెడ్డి హెచ్ఎంటి వెల్ఫేర్.అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

మృతుడు దేశపాక అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన దేశపాక అశోక్ ఇటీవల పాము కాటుకి గురై మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్, గ్రామ ఉపసర్పంచ్ బీసు ప్రశాంత్, జక్కుల యాదయ్య, మాజీ ఎంపిటిసి పొన్నగాని మహేష్, వార్డు మెంబర్ మధు,మహేష్ , నర్సింహ,వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్ భిక్షమయ్య, రాములు,లోడె ప్రవీణ్, మహేందర్ రెడ్డి,రమేష్, ఉపేందర్ ,శ్రీనివాస్ రెడ్డి యాదిరెడ్డి,నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్ణదేవుడు కరుణించాలని మల్లాపురం గ్రామంలో ప్రత్యేక పూజలు

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో వర్షాలు కురువక రైతులు ఇబ్బంది పడుతుంటే రైతు కూలీలు అందరూ గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారికి వర్షాలు కురవాలని అమ్మవారి గుడి ముందు జలకడవలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు గోపి పద్మ, గోపి సోమమ్మ, గోపి లక్ష్మి, గోపి కళ, నాగారం మౌనిక, చల్లూరి లక్ష్మి, కళ్లెం రాములమ్మ, అనూష , గోపి లక్ష్మి, లావణ్య, గోపి శోభ, అనిత, భార్గవి , చల్లూరి తులసి, పొట్ట లక్ష్మి, పల్లెపాటి పద్మ.తదితరులు మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించిన వారికి గ్రామ ప్రజల పక్షాన వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య, శిఖ శ్రీనివాస్ గారు కృతజ్ఞతలు తెలిపారు.వర్షాలు కురిసే వరకు గ్రామం నుంచి కరువు కాటకాలను పోయేవరకు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 23:

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రధాని మోడీ ఇంటి దగ్గర ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వ బలగాల లాఠీచార్జ్ చేసిన దాడిని నిరసిస్తూ భువనగిరి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భట్టు సందీప్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భట్టు సందీప్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు 1542 పరీక్షల పేపర్లను లీక్ చేసిందని నీట్ పరీక్ష పేపర్ లీక్ వల్ల విద్యార్థులు చనిపోయారని వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిందని ఆర్థికంగా మానసికంగా చాలా నష్టపోయారని దీనికి కారణమైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులపై ఢిల్లీలో జరిగిన దాడికి బాధ్యత వయిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏడు మేక మహేష్ యాదవ్,పోత్నక్ సత్య శివప్రసాద్, మసూద్, శివసాయి, అసాద్,డెశెట్టి.సాయి చరణ్, వరుణ్, దుర్గ, తేజ,బడే.చాణక్య,జలీల్, దేవేందర్, సాయి, మహేందర్, శ్రీశాంత్, హాసన్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

బాచుపల్లి డివిజన్ క్రాంతి నగర్ కాలనీలో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాంగ్రెస్ పార్టీ కోలన్.హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 23

బాచుపల్లి డివిజన్ పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో సీఎంసీ నిధులతో మంజూరైన రూ.2 కోట్ల విలువైన రోడ్లు, పార్క్ అభివృద్ధి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక.సదుపాయాలు.కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,కాలనీల.అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని.దశలవారీగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ వీరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, మురళి, నర్సింగరావు, కాలనీ సభ్యులు బుగ్గ రెడ్డి, రాజసుర, నవీన్, వంశీ, శ్రీధర్, హరి, కృష్ణ, రఘు తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో జలసిరీ పోస్టర్ ప్రదర్శన

పాల్గొన్న సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, అధికారులతో జరిగిన మండల సమావేశంలో "జలసిరీ"పోస్టర్ ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్, మండల పరిషత్ అధికారి నారగోని శ్యామ్ కుమార్ గౌడ్, తహసీల్దార్ లావణ్య ,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, వైద్యాధికారులు, ఎంఇఓ, పంచాయతీ రాజ్ ఏఈ, వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు, మండల పరిషత్ సూపరింటెండెంట్,విబిజీ రామ్ జీ ఏపీఓ రమేష్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సోమనపల్లిలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం

మంథని, జూలై 23 (మీడియా టుడే):
ఓకే ఓటు ఓకే వ్యక్తి అనే నిదానంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియ మంథని మండలం సోమనపల్లి లో గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు సోమన్ పల్లి గ్రామం బూత్ నెంబర్ 131 పరిధిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అహర్నిశలు కృషి చేసిన బిఎల్వోలు, బిఎల్ఎలు ,పంచాయతీ సిబ్బందితో పాటు సహకరించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన వివరాలను సకాలంలో స్వీకరించి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారుల సేవలను ఆయన కొనియాడారు. గ్రామ ప్రజలు చూపిన సహకారం వల్లే సోమనపల్లి గ్రామంలో సర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయగలిగామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన బిఎల్వోలు, బిఎల్ఎ లకు ,గ్రామ పంచాయతీ సిబ్బందికి, గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు దామోదర్ ,సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఆయేషా ఫాతిమా, అనిల్ రెడ్డి , బిఎల్వోలు గువ్వల మంజుల ,ఆకాష్, కుమార్, రాజు, మహేష్, సతీష్, రంజిత్,దుర్గయ్య, శ్రీధర్,రాజబాపు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలీన ప్రహరీ గోడను పునర్నిర్మించాలి

సిర్పంగి స్వామి - సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్

మీడియా టుడే వలిగొండ జూలై : 23
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలిపోయిన ప్రహరి గోడ స్థానంలో నూతన ప్రహరి గోడను నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం రోజు వేములకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ సుమారు 10 గ్రామాల నుండి రోజు వందలాదిమంది వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వస్తున్నారని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ అనేక చోట్ల ధ్వంసమై కూలిపోవడం జరిగిందని దీంతో అనేకమంది ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ రకాల అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా చేసుకుంటున్నారని దీంతో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్రహరీ గోడను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండగా ఒకరిని వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటేషన్ పై పంపారని వెంటనే అదనపు మెడికల్ ఆఫీసర్ ను నియమించాలని, ఖాళీగా ఉన్న రెండు అటెండర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, స్వీపర్ పోస్ట్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో విపరీతమైన కోతుల, కుక్కల బెడద ఉన్నదని దీంతో ఆసుపత్రికి వచ్చేవారు తీవ్రమైన ఇబ్బందులు

పడుతున్నారని వెంటనే కోతుల మరియు కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అడిచర్లపల్లి ధర్మచారి, కర్ణకంటి మల్లేశం, శ్రీకాంత్, సత్తయ్య, నరసింహ ల తోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ములుగు జిల్లా యువజన నేతలు

ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్

మల్లంపల్లి మండల యువజన అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్

మల్లంపల్లి ప్రతినిధి జూలై 23 (మీడియా టుడే)
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా యువజన విభాగం నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యువజన అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ యువ నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించారు. యువత ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుత్సాహానికి గురికావద్దని, ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక

పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేస్తూ, పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా కంటికి రెప్పలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మొర్రిరాజు యాదవ్ మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడైన కేటీఆర్ నాయకత్వంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన విభాగం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, యువజన నాయకులు అశోక్, చారి, సురేష్, చిరంజీవితో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలినో పరిస్థితుల నేపథ్యంతో రైతులకు పంటలపై అవగాహన కల్పన : ఏఈఓ సాయి

మీడియా టుడే వలిగొండ జూలై : 23
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులతో కలిసి ఏఈఓ సాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ, వాతావరణ శాఖ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మిక ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఎల్ నినో ప్రభావంతో ఈ వానకాలం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని, భూగర్భ జలాలు అడుగంటుపోయే ప్రమాదం ఉందని తద్వారా రైతులందరూ సామూహికంగా నేటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను పండించాలని సూచించడం జరిగింది. ఒక ఎకరా వరి పండించే నీటితో 3 నుంచి 4 ఎకరాల వరకు ఆరుతడి పంటలను పండించవచ్చని తద్వారా స్థిర ఆదాయం పొందవచ్చు అని వివరించారు. ముఖ్యంగా అధిక నీటితో పండే వరి సాగునీ తగ్గించి ప్రత్యామ్నయ పంటలయిన కంది, పెసర, మినుము, నువ్వులు, రాగి, జొన్న, సజ్జ వంటి తక్కువ కాలంలో తొందరగా చేతికొచ్చే ఆరుతడి పంటలను తక్కువ నీటితో పండించుకోవచ్చనీ వివరించడం జరిగింది అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని, కూరగాయల సాగు కి ప్రభుత్వం సబ్సిడీలో డ్రిప్ సౌకర్యం కల్పిస్తున్నందున కూరగాయల సాగు చేయాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ గళమెత్తింది

జగదేవ్‌పూర్‌లో నిరసన జ్వాలలు

జగదేవ్‌పూర్, జూలై 23: (మీడియా టుడే)
కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కొంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు మహేష్, విద్యాధర్, ఓం ప్రకాష్, తనీష్, హేమ బాలమ్మ సురేష్, మల్లేశం, నరసింహారెడ్డి, దయాకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజేందర్, రామ్‌రెడ్డి, చిలుకూరి మహేందర్ రెడ్డి, రాగుల రాజు, దండే వెంకటేష్, బింగి నరసింహులు, ఎండి అజీజ్, గుబ్బ శ్రీనివాస్, అమర రాము, జహంగీర్ గౌడ్, మునీర్, తిరుపతి రెడ్డి, అయూబ్, కొంపల్లి భాను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో భూ సమస్యలకు చెక్ కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23
భూముల రీసర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, నిజమైన రైతులకు న్యాయం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. గురువారం మెదక్ మండలం కొంటూర్ గ్రామంలో భూభారతి భూముల రీసర్వేపై నిర్వహించిన గ్రామసభలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏళ్ల తరబడి మోకాపై సాగు చేస్తున్న నిజమైన రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్రమంగా పట్టాలు పొంది సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రెవెన్యూ రికార్డుల ఆధారంగా పారదర్శకంగా పరిష్కరిస్తామని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ముందుగా గ్రామంలోని భూముల హద్దులను ఖరారు చేసి, భూములపై స్పష్టత తీసుకురావడంతో పాటు ప్రభుత్వ భూములను కూడా గుర్తిస్తామని తెలిపారు. పట్టా ఉండి మోకాపై లేని వారు, మోకాపై ఉండి పట్టా లేని వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, ప్రజల సహకారంతో భూ సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు యువ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్నీ పురస్కరించుకుని గురువారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది . తెలంగాణ ప్రాంత ప్రజల కోసం పార్లమెంట్లో కొట్లాడుతున్న కిరణ్ కుమార్ రెడ్డి రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాపతినిధులు,సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శంభీపూర్ లోని మహంకాళి అమ్మవారి బోనాల పండుగ ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 23
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ డివిజన్ శంభీపూర్ లో 02వ తేదీన జరగనున్న మహంకాళి అమ్మవారి బోనాల పండుగ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలు సజావుగా మరియు సురక్షితంగా జరిగేలా చూసేందుకు భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పారిశుధ్యం, సదుపాయాలు, విద్యుత్ దీపాలంకరణ, ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో వారు ఫోన్ లో మాట్లాడి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో వ్యవహరించాలని ఆలయ కమిటీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండల వెంకటేష్, లింగం గౌడ్.సంగొల్ల తిరుమలేష్, వడ్డే యాదగిరి, అర్కల సురేష్, శేఖర్ గౌడ్, బాలమల్లేష్ రాజు, క్యాసారం శ్రీశైలం యాదవ్, మల్లేష్, కుమ్మరి ప్రశాంత్, సంగొల్ల హనుమంతు, వడ్ల విరాట్, యాదయ్య, అర్కల ప్రవీణ్, మంగలి వెంకటేష్, పాల్గొన్నారు.

డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు ధనరాజ్ గౌడ్‌కు KLR అభినందనలు

బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్), జూలై 23 (న్యూస్):
మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నల్లెంకి ధనరాజ్ గౌడ్ నియామకం సందర్భంగా, ఆయన డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చెన్న లక్ష్మారెడ్డి (ఖూ=)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు ఖూ=కు నల్లెంకి ధనరాజ్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఖూ= మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ధనరాజ్ గౌడ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ సేవాదళ్

ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల ధర్నా..

విద్యార్థులపై బనాయించిన కేసులు ఎత్తివేయాలి...ముఖేష్ ఖన్నా

జగిత్యాల మీడియా టుడే- జూలై 23
గత రెండు రోజులుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యు జి సి, నీట్, తదితర పోటీ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థుల ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ ఖన్నా. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎవరు అధైర్యపడవద్దని నీట్ పరీక్ష లో జరిగిన అవకతవకలపై కేంద్రం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ఈ అంశంపై పార్లమెంట్లో చర్చించాలని దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు వదిలేది లేదని నీట్ పేపర్ లీకేజ్ అయిందన్న బాధలో ఆత్మహత్య చేసుకున్న 12 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కరికి కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీ జరగకుండా చూడాలని, విద్యార్థుల మీద ఎలాంటి కేసులు బనాయించవద్దని లేని పక్షంలో కాంగ్రెస్ సేవాదళ్ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు

మాజీ సర్పంచ్ మాతృమూర్తి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 23

బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జక్క వెంకటరెడ్డి మాతృమూర్తి అయిన జక్క లక్ష్మమ్మ గత మూడు రోజుల క్రితం పరపాదించినారు,ఈ విషయం తెలుసుకొని గురువారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి వారి సొంత గ్రామమైన పులిగిల్లకి వెళ్లి వారి కుటుంబని పరామర్శించి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు,వారి వెంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్,దండబోయిన బాలరాజు, పల్లెపట్టి రవికుమార్,కొండల్ నాగారం నరేష్,తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులు సంక్షేమం కోసమే టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 23

మేడ్చల్ జిల్లాకు చెందిన పలువు సీనియర్ జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా. మేడ్చల్. నియోజకవర్గం బోడుప్పల్ సర్కిల్ సీనియర్ జర్నలిస్టులు కలుకూరి ఎల్లయ్య, కాడిగల శ్రీకాంత్, జవహర్ నగర్ కు చెందిన ఆర్ సి శ్రీకాంత్ తో పాటు పలువురు జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) లో చేరారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు ఎస్ కె సలీమా చేతుల మీదుగా వారికి సభ్యత్వం ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో గురువారం కాప్రా ఎస్ రావు నగర్ లో జరిగింది. జర్నలిస్టుల హక్కులు సంక్షేమం పట్ల ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యేందుకే టిడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నామని ఈ సందర్భంగా ఎల్లయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి బనావత్ రవి నాయక్, జిల్లా నాయకులు సుధాకర్, విష్ణు, నర్సింహ అరుణ్ జర్నలిస్టులు పాల్గొన్నారు .

వసతి గృహాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23:

విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా వసతి గృహాల్లో ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాస్టల్ నిర్వాహకులను ఆదేశించారు.గురువారం చిన్న శంకరంపేట మండల పర్యటనలో భాగంగా షెడ్యూల్డ్ కులాల (బాజ) బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలను వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టల్ గదులు, మరుగుదొడ్లు ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో మొక్కలను క్రమపద్ధతిలో పెంచాలని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ నిధులను వినియోగించి అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు. విద్యార్థులకు తగినంత వెలుతురు ఉండేలా అదనపు ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేయాలని, హాస్టల్‌లోకి బయటి వ్యక్తులను అనుమతించవద్దని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో హాస్టల్ వార్డెన్ తులసీరామ్, ఎంపీడీవో దామోదర్, సర్పంచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

జగదేవ్‌పూర్, జూలై 23: (మీడియా టుడే)

జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ చర్యలపై గ్రామసభ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా వరి సాగు తగ్గించి చిరుధాన్యాలు, పప్పుదినుసులు, నూనెగింజలు, ఆయిల్‌పామ్ వంటి పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు.అనంతరం వీబీజీ రామ్–జీ సాంకేతిక సహాయకుడు బాలకృష్ణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, ఫార్మ్‌పాండ్లు, బోరుబావుల రీచార్జ్ వంటి వర్షపు నీటి సంరక్షణ చర్యల ప్రాధాన్యాన్ని వివరించారు.గ్రామసభలో సర్పంచ్ మహేష్ యాదవ్, ఉపసర్పంచ్ బాలరాజు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణప్రసాద్, ఏఈఓ సాయి ప్రసన్న, వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వ సూచనలను పాటించి ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలని సర్పంచ్ కోరారు.

నీట్ వ్యవహారంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం, రేపు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

మీడియా టుడే, నిజామాబాద్ జిల్లా:
(జులై 23.) బోధన్ మండలం:

ఢిల్లీలో విద్యార్థుల పై జరిగిన లాఠీఛార్జ్‌ను నిరసిస్తూ, నీట్ పరీక్షల వివాదం, పై రేపు (జూలై 24) రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల ఐక్య వేదిక (ఏఐఎఫ్ డి.ఎస్, ఏఐఎస్ బి , పిడిఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ, ఏఐపిఎస్ యు) పిలుపు నిచ్చింది. ఈ మేరకు బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బంద్ పోస్టర్‌ను విడుదల చేశారు. విద్యా సంస్థల నాయకులు ప్రధాన డిపాండ్లను తెలిపారు. దేశ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ)ని పూర్తిగా రద్దు చేయాలి. ఢిల్లీలో శాంతియుత నిరసనకారులపై లాఠీఛార్జ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల పై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. ఈ న్యాయమైన పోరాటానికి పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ఎండి మోసిన్ (ఏఐఎఫ్ డి ఎస్), డి. నాగరాజు (ఏఐఎస్ బి) కోరారు.

కాక్రోచ్ జనతా పార్టీ ముసుగులో దేశ వ్యతిరేక శక్తుల చర్యలను ఖండిస్తూ బోధన్‌లో బిజెపి రాస్తారోకో, ధర్నా

ప్రధాని మోడీ, ఆయన మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలపై నిరసన

మీడియా టుడే, నిజామాబాద్ జిల్లా:
(జులై 23.) బోధన్ మండలం:

కాక్రోచ్ జనతా పార్టీ ముసుగులో దేశ పార్లమెంటు పై, ప్రధాని నరేంద్ర మోడీ నివాసంపై దాడికి యత్నించిన సంఘ విద్రోహ శక్తులను వెంటనే అరెస్టు చేయాలని, ప్రధాని మోడీ దివంగత మాతృమూర్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బోధన్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో రాస్తారోకో మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బోధన్ బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ.ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్పే పర్ లీకేజ్ అంశంపై "కాక్రోచ్ జనతా పార్టీ" పేరుతో పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నిరసనలో విద్యార్థి సంఘాల రూపంలో దేశ వ్యతిరేక శక్తులు పాల్గొని, పోలీసులు ఎంత నచ్చజెప్పినా వినకుండా రాళ్లతో దాడి చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ ని దూషించడంతో పాటు, ఆయన తల్లిగారిని అసభ్య పదజాలంతో దూషించడం బోధన్ బిజెపి పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసనలు శాంతియుతంగా, సమస్య పరిష్కారం దిశగా ఉండాలి. కానీ దేశ గౌరవ ప్రతిష్టలను దెబ్బతీసేలా ఉండకూడదు. విద్యార్థులు దేశ భవిష్యత్తు రక్షణ కోసం ముందుండాలి. కానీ కాక్రోచ్ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ ముసుగులో దేశ విచ్ఛిన్నకర శక్తులతో కలిసి పార్లమెంటుపై, ప్రధాని నరేంద్ర మోడీ గారి ఇంటిపై దాడి చేసే కుట్రను పోలీసులు భగ్నం చేశారు. పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులపై ముందుగానే తెచ్చుకున్న టిప్పర్ లారీలలోని పెద్ద పెద్ద రాళ్లతో దాడి చేయడం ఏ విధమైన విద్యార్థి నిరసన అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్లు గొడుగు ధర్మపురి, మాసిని వినోద్‌లి, పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, ఉపాధ్యక్షుడు గాదె సందీప్, కార్యదర్శి దేవకాటే శివరాజ్, సీనియర్ నాయకులు హన్మాండ్లు చారి, పెరక వెంకటేష్, పప్పుల వేణు, బీజేవైఎమ్ , పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతమ్ గౌడ్, చరణ్, గడ్డం శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, వినయ్, లింగు వినోద్, ఫణీంద్ర, పాండవుల భూమయ్య, కస్ప లింగం, అనీల్, బిల్లా విజయ్, సాగర్, శివ రాజు, చింటూ, భాస్కర్, పడాల శ్రీను, కిరణ్, ప్రవీణ్, దీపక్, చీర్ల కిషోర్, సుదర్శన్, విశ్వనాథ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి

నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని, కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23:

ఢిల్లీలో తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని బీఆర్ఎస్ మెదక్ జిల్లా ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వినాల్సిందే తప్ప, బలప్రయోగంతో అణచివేయడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు.నీట్ పరీక్షకు సంబంధించిన వివాదాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలపై నిష్పక్షపాత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించే చర్యలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కంటారెడ్డి తిరుపతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు కాలం చెల్లింది

దేశ విచ్ఛిన్న శక్తుల ఆటలు సాగవు - షాద్ నగర్ బీజేపీ నేత చెట్ల వెంకటేష్

మీడియా టుడే షాద్నగర్ జూలై 23

దేశంలో యువతను తప్పుదారి పట్టిస్తూ రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు, దేశ విచ్ఛిన్న శక్తులు ప్రయత్నిస్తున్నాయని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ ఆరోపించారు. దేశ రాజ్యాంగ వ్యవస్థను, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు దేశ యువత ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన పరిణామాలపై స్పందించిన చెట్ల వెంకటేష్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ.. నీట్ పరీక్షకు సంబంధించిన సమస్యపై ప్రారంభమైన నిరసన కార్యక్రమాలు పక్కదారి పట్టి ఇతర అంశాల వైపు మళ్లాయని ఆరోపించారు. నిరసనల్లో కొన్ని వివాదాస్పద నినాదాలు, వ్యాఖ్యలు ఎందుకు వచ్చాయో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటు ముట్టడికి ప్రయత్నించిన ఘటనపై కూడా ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు.యువతను అడ్డుపెట్టుకుని కొందరు స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా, రాజకీయ అస్థిరత సృష్టించే ప్రయత్నాలను ప్రజలు, యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.దేశ రాజధానిలో జరిగిన నిరసన కార్యక్రమాలకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే నిజమైన విద్యార్థుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని అన్నారు. దేశంలో రాజకీయ అస్థిరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని, అందుకే ప్రజలు బీజేపీ, ఎన్డీఏ కూటమికి మరోసారి మద్దతు ఇచ్చారని చెట్ల వెంకటేష్ పేర్కొన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించే శక్తుల ఆటలు త్వరలోనే ముగుస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోతోందని, కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడుతున్నాయని ఆయన విమర్శించారు. దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ వ్యతిరేక, విచ్ఛిన్న శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్ల వెంకటేష్ సూచించారు. జై భారత్.. జై హింద్ అని ఆయన పేర్కొన్నారు...

స్వర్గీయ స్వతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ గారి 170 జయంతి

పత్రిక సోదరులకు నమస్కారం ఈరోజు స్వర్గీయ స్వతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ గారి 170 జయంతి సందర్భంగా భాగ్యనగర్ లో గణేష్ ఉత్సవ సమితి కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగింది భాగ్యనగర్ గణేష్ చౌరస్తా సమితి ఏర్పడి 47 సంవత్సరాలు కావస్తుంది స్వతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ గారు చేపట్టినటువంటి సామూహిక గణేష్ నిమజ్జనాన్ని భాగ్యనగర్ లో నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరము జూలై 23 తిలక్ జయంతి రోజు కార్యాలయాన్ని ప్రారంభించుకొని వినాయక చవితి నుండి నిమజ్జనం అనంత చతుర్దశి వరకు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు కాబట్టి ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా బండారు దత్తాత్రేయ గారు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్ గారు రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు

ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామకంలో అవకతవకలు

-విచారణ జరిపి న్యాయం చేయాలి,దగ్గుబాటి సామ్రాజ్యం

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

గ్రామంలో జరిగిన ఉద్యోగాల నియామక ప్రక్రియలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని దగ్గుబాటి సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలు ఉన్నప్పటికీ తనను పక్కనపెట్టి, అర్హత లేని లేదా తక్కువ అర్హతలు కలిగిన ఇతర వ్యక్తులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆమె ఆరోపించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఉద్యోగాల ఎంపిక విషయంలో గ్రామ అధికార పార్టీ నాయకులు,సంబంధిత ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వ్యవహరించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ పేరుతో అభ్యర్థులను రోజుల తరబడి కాలయాపన చేయించి, చివరకు నిబంధనలకు అనుగుణంగా ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం ఒక నిమిషం పాటు ఇంటర్వ్యూ నిర్వహించి, అభ్యర్థుల అర్హతలు, విద్యార్హతలు, అనుభవాన్ని సరిగా పరిశీలించకుండా ఉద్యోగాలకు ఎలా ఎంపిక చేశారని ఆమె ప్రశ్నించారు.ఇంటర్మీడియట్ కనీస అర్హతగా ఉన్నప్పటికీ, దానికంటే ఎక్కువ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులను పక్కనపెట్టి, స్థానిక నాయకులు కు నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ నియామకాల విషయంలో డబ్బులు చేతులు మారినట్లు తమకు అనుమానం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు,అందువల్ల ఈ మొత్తం వ్యవహారంపై అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు.ఉద్యోగాల నియామకానికి సంబంధించిన దరఖాస్తులు, అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూ ప్రక్రియ, ఎంపిక జాబితా, అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన విచారణ జరపాలి. నాకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలి. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా మళ్లీ పరిశీలించాలి" అంటూ విలేకరుల ఎదుట తన ఆవేదనను వ్యక్తం చేశారు.అలాగే మీడియా మిత్రులు కూడా తమకు సహకరించి, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జరిగిన అన్యాయంపై నిజానిజాలను వెలికితీసి, బాధితులకు న్యాయం జరిగేలా జర్నలిస్టులు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు1న నిర్వహించే "మహాధర్నా "పోస్టర్ను ఎంఈఓ పీష్వా రాజేంద్ర రావు విజయవర్ధని చేతుల మీదుగా విడుదల చేశారు

చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 23

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (టి పి యు ఎస్) పిలుపుమేరకు ఉద్యోగఉపాధ్యాయుల సమస్యల పరిష్కారార్థం ఆగస్టు 1న నిర్వహించ తలపెట్టిన "మహా ధర్నా" పోస్టర్ను గణిత శిక్షణా కార్యక్రమం విరామ సమయంలో చిన్నంబావి మండల ఎం ఈ ఓ పీష్వా రాజేందర్ రావు మరియు టి పి యు ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు విజయవర్ధిని చేతుల మీదుగా జడ్.పి.హెచ్.ఎస్ దగడలో విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ, ఉపాధ్యాయులను మానసిక ఆవేదనకు గురిచేస్తున్న సమస్యల పరిష్కారానికి సంఘాలకతీతంగా అందరూ ఈ మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పవన్ కుమార్, నర్సింగ్ రావు, తపస్ చిన్నంబావి మండల శాఖ అధ్యక్షుడు అనుకలి శివరాముడు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఒరే కరుణాకర్, తపస్ మండల మహిళా అధ్యక్షురాలు శివలీల, కాంప్లెక్స్ కో-కన్వీనర్లు రవి, రాజు, కోశాధికారి నరేందర్, తపస్ సభ్యులు అనిత, సరిత, మస్రీన్, అనూష, దేవమ్మ, కవిత, బి. కవిత, ఉమావతి, పార్వతి, వెంకటస్వామి, నెహ్రూ, రామస్వామి మరియు సోదర సంఘాల సభ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

"ఎస్ఎఫ్ఐ" ఆధ్వర్యంలో ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ 120వ జయంతి వేడుకలు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో పోరాడుదాం

మీడియా టుడే, నిజామాబాద్ జిల్లా: (జులై 23.) బోధన్ మండలం:

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు స్థానిక కంఠేశ్వర్ సిఎస్ఐ, కళాశాల లో అమరవీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 120వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ. భారతదేశ ముద్దుబిడ్డ చంద్రశేఖర్ ఆజాద్ పోరాట పటిమను నేటి యువత ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరుడు ఆజాద్ అని కొనియాడారు. కకోరి కుట్ర కేసులో అరెస్ట్ అయిన తర్వాత మెజిస్ట్రేట్ వద్ద "నా పేరు ఆజాద్, నేను స్వేచ్ఛ కోసం పోరాడుతున్నాను, నా ఇల్లు జైలు"అని గర్జించిన త్యాగమూర్తి అని తెలిపారు. బ్రిటిషర్లకు చిక్కకుండా ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురా వడంలో కృతనిశ్చయం తో పోరాడారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర కేబినెట్ నుండి తొలగించాలనిలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సామ్యూల్ శాంతి కుమార్ ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు ఆజాద్, నగర నాయకులు గణేష్, కిరణ్, రఘు, అక్షయ్, తదితర విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా చిరంజీవి ఎన్నిక

నారాయణఖేడ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోజి రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి బి. రాములు యాదవ్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కన్వీనింగ్ కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా చిరంజీవిని ఎన్నుకోగా, కమిటీ సభ్యులుగా లక్ష్మణ్, మోష, బోరంచ గణేష్, షోయల్ రాజేష్, శోభలను నియమించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన చిరంజీవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలో ప్రజా సమస్యలు, కార్మికుల సమస్యలు, రైతుల సమస్యలు మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసి, సంస్థాగతంగా మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇట్లు,చిరంజీవిజిల్లా కన్వీనర్

నీట్ విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన జిల్లా న్యాయవాదుల సంఘం

- యువతపై కేసులు నమోదు చేయొద్దు..
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం, జులై 23 (మీడియా టుడే):

ఢిల్లీలో నీట్ విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా జిల్లా న్యాయవాదుల సంఘ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను తీవ్రంగా ఖండిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి పోస్టాఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.తదనంతరం న్యాయవాదులు సంఘ కార్యాలయం నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి మాట్లాడుతూ, నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, కేసులు నమోదు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలు సమంజసం కాదని పేర్కొన్నారు.యువతపై అకారణంగా కేసులు నమోదు చేయకుండా వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎల్‌యూ, ఐఏఎల్,ఐఎల్‌పీఏ సభ్యులు, జేబీపీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కామేష్, జిల్లా న్యాయవాదుల సంఘ సభ్యులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా 'క్యూ క్యూ' 108

వరంగల్ జిల్లాలో 25,779 అత్యవసర కేసులకు తక్షణ సేవలు

ఒక్క కాల్‌తో ప్రాణాలకు భరోసా.. 108 సేవలతో వేలాది మందికి ఊరట

వివరాలు వెల్లడించిన ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ , జిల్లా మేనేజర్ భరత్ కుమార్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 23 మీడియా టుడే న్యూస్)

ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణరక్షక సేవలు అందిస్తూ 108 అంబులెన్స్ సేవలు వరంగల్ జిల్లాలో విశేషంగా సేవలందిస్తున్నాయి. ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవ వేదనలు, శ్వాసకోశ సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో 108 సిబ్బంది వేగంగా స్పందించి బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రులకు తరలిస్తున్నారు.వరంగల్ జిల్లాలో ప్రస్తుతం 15 అంబులెన్స్‌లు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. 2025--26 కాలంలో మొత్తం 25,779 అత్యవసర కేసులకు 108 అంబులెన్స్ సిబ్బంది స్పందించి బాధితులను సురక్షితంగా ఆసుపత్రులకు చేర్చినట్లు అధికారులు తెలిపారు.ప్రతి అంబులెన్స్‌లో శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (జుమీ), అనుభవజ్ఞులైన పైలట్లు విధులు నిర్వహిస్తూ ఘటనాస్థలంలోనే ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. దీంతో అనేక మంది ప్రాణాలు సకాలంలో కాపాడబడుతున్నాయి.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, జిల్లా మేనేజర్ భరత్ కుమార్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన అత్యవసర వైద్య సేవలు అందించడమే 108 సేవల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారంతో 108 సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.



District	Month	Medical Cases
Warangal	Apr-25	1605
Warangal	May-25	1717
Warangal	Jun-25	1674
Warangal	Jul-25	1718
Warangal	Aug-25	1922
Warangal	Sep-25	2000
Warangal	Oct-25	1971
Warangal	Nov-25	1865
Warangal	Dec-25	1924
Warangal	Jan-26	1860
Warangal	Feb-26	1784
Warangal	Mar-26	1947
Warangal	Apr-26	1753
Warangal	May-26	2039
	Total	25779

ఇందూరలో "శ్రీ జగన్నాథ్ రథయాత్ర మహోత్సవాన్ని జయప్రదం"చేయండి

- ఇస్కాన్ - ఆహ్వానం "

నిజామాబాదు జులై 23 (మీడియా టుడే ప్రతినిధి): జగన్నాథుడు కొలువైన పూరి పట్టణంలో మాదిరిగానే మన ఇందూరు నగరంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని జూలై 24 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నీలకంఠేశ్వర ఆలయం నుండి శ్రీరామ గార్డెన్ వరకు అంగరంగ వైభవంగా ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తారని కేంద్రంలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన రథయాత్ర సన్నాహక సమావేశంలో అధ్యక్షులు రామానంద రాయ్ గౌరదాస్ తెలిపారు.ఈ రథయాత్ర శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద మధ్యాహ్నం ప్రారంభమై రైల్వే కమాన్, గణేష్ చౌక్ ,రైల్వే స్టేషన్, బస్టాండ్ ,గాంధీ చౌక్, పెద్ద బజార్, శివాజీ చౌక్, పులాంగ్ చౌరస్తా మీదుగా ఎల్లమ్మ గుట్ట కమాన్, కోర్టు చౌరస్తా నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా సాయంత్రం 7 గంటలకు ఆర్మూర్ రోడ్డు లోని శ్రీరామ గార్డెన్ కు చేరుతోంది.శ్రీరామ గార్డెన్ లో సాంస్కృతిక కార్యక్రమాలు మరియు భజనలు, సంకీర్తనలు, జగన్నాథ స్వామి వారికి అభిషేకము, చప్పన్ భోగ్ నివేదనతో పాటు భక్తులందరికీ అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమం రాత్రి 10 గంటల వరకు శ్రీరామ గార్డెన్ లో ఉంటుందని అన్నారు.ఇట్టి రథయాత్ర మహోత్సవంలో మహిళలు, పురుషులు ,పిల్లలు ,పెద్దలు, సమస్త భక్తజనులు వేలాది సంఖ్యలో హాజరై భగవంతుడి యొక్క అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆహ్వానిస్తున్నాము, రథం పైన ఉన్న జగన్నాథుడిని దర్శించడం, జగన్నాథుడి రథాన్ని లాగటం వలన మళ్లీ జన్మను ఎత్తాల్సిన అవసరం లేకుండా మోక్షాన్ని భగవంతుడు అనుగ్రహిస్తాడని మన పురాణాలు చెబుతున్నాయి. జగన్నాథుడు సమస్త లోకానికి నాయకుడు ఆయన సమస్త దుఃఖాల నుంచి మన జీవితాన్ని అనుగ్రహించేవాడుఅటువంటిమహోన్నతమైన మహాదేవుడు యొక్క రథయాత్ర మన నగరంలో జరగటం ఎంతో ఆనందించదగ్గ విషయం ఈ రథయాత్రలో జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు రేపు నగరంలో జరుగుతున్న రథయాత్రకు వేల సంఖ్యలో విచ్చేసి స్వామివారి రథాన్ని లాగి పునీతులు కావలసిందిగా కోరడం జరుగుతున్నది.జగన్నాథుడి రథాన్ని లాగడం ద్వారా సమస్త జన్మంతరాలలో చేసిన పాపాలు పరిహారం కావడమే కాకుండా విశేషమైన పుణ్యము మరియు స్వామి యొక్క అనుగ్రహం లభిస్తాయని ఎంతోమంది గురువులు తెలిపారు కావున పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ రథయాత్ర మహోత్సవానికి హాజరై మన మన ఇందూరు నగర పురవీధుల గుండా సాగే రథయాత్రను విజయవంతం చేయాలని తద్వారా స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు ఈ సమావేశంలో ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం అధ్యక్షులు రామానంద రాయ్ గౌరదాస్, గంగారెడ్డి ప్రభు, మాదాసు స్వామి యాదవ్, రఘుపతి,రాధ రాజా గోపికేశ దాస్, బలరాం ప్రభు, సునీల్ ప్రభు, రోహిత్ ప్రభు, నవరూప ముకుంద దాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ

మీడియా టుడే ఫీనిక్స్ సొసైటీ, కాజిపేట సభ్యులు నేడు ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని వివిధ పాఠశాలల్లో "బ్యాక్ టు స్కూల్ విత్ స్మైల్" కార్యక్రమం కింద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చదువులో ముందుకు సాగుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమవంతు సాయం అందించడంలో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరింత మద్దతు, సహాయం అందించాలని తమ ఆకాంక్షను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ తో పాటు ఫీనిక్స్ సొసైటీ ప్రెసిడెంట్ జీతు జాన్, సభ్యులు రెమ్యా జీతు, అన్నీ జాన్, పవన్ కుమార్, గౌతమ్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.పిల్లల్లో చదువుతో పాటు స్ఫూర్తిని నింపే "బ్యాక్ టు స్కూల. స్కూల్ విత్ స్మైల్" వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో బలాన్ని, ఆశను ఇస్తున్నాయని వ్యవస్థాపక సభ్యులు చెప్పారు. సమాజంలో విద్య విలువను పెంపొందిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరిన్నిసార్లు నిర్వహించబోతున్నామని తెలిపారు.

ప్రభుత్వం స్పందించి కన్నాయిగూడెంలో బ్యాంక్ ఏర్పాటు చెయ్యాలి

బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత

మీడియా టుడేన్యూస్ కన్నాయిగూడెం

జులై 23 గురువారం రోజున కన్నాయిగూడెం మండలం గుట్టెవుల గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిథిదులుగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య బీజేపీ మండల పార్టీ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు అదేవిదంగా ఈ సమావేశం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ బీజేపీ ని మండలం లోని బలోపేతం చేస్తూనే కాంగ్రెస్ చేస్తున్నా అవినీతి అక్రమాలపై ప్రజలకు చెప్పాలని అన్నారు అదేవిదంగా కన్నాయిగూడెం మండలం ఏర్పాటు చేసి ఇప్పటికి 9 సంత్సరాలు పూర్తి అయినప్పటికీ ప్రజలకు రైతులకు బ్యాంక్ సౌకర్యం లేక కన్నాయిగూడెం మండలం లోని 6000వేల మంది 55కిలోమీటర్ల దూరం రావలసి వస్తుంది అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం బ్యాంకు కు 55కిలోమీటర్లు వెళ్ళినప్పటికి నెట్ వరకు లేక పోతే ఒక్క పనికి 2/3రోజులు తిరగడం వలన ప్రజల ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు అదేవిదంగా 1992లో కన్నాయిగూడెం పేరుతో ఏర్పాటు చేసినటువంటి పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను నాడు సౌకర్యం లేదాని కారణం తొ ఏటూరునాగారం మండల కేంద్రానికి తరలించడం జరిగింది అన్నారు అదేవిదంగా కన్నాయిగూడెం మండలం లోని రైతులు 6000వేల మంది రైతుల అకౌంట్స్ మహిళ సంఘాల అకౌంట్ స్ కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ లోనే ఉన్నాయి అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను కన్నాయిగూడెం తరలించిన మంచిదే ఆలా సాధ్యం కానీ యెడల కన్నాయిగూడెం లో నూతన బ్యాంక్ ఏర్పాటు చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ జిల్లా కాన్సల్ నెంబర్ ఆకుల సత్యం మండల ఉపాధ్యక్షులు బొగ్గుల భాస్కర్ పానుగంటి సంగీత మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట మధుకర్ బూతు అధ్యక్షులు ఆలం రాంబాబు భూతు అధ్యక్షులు ఆకుతోట దుర్గాప్రసాద్ పళ్ళ వెంకటేశ్వార్లు శ్రీనివాస్ అనర్ కానీ సత్యం మరుగోని మౌనిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల హక్కుల రక్షణే 'టిజెఎ' ధ్యేయం

వృద్ధులకు అన్నదానం చేసి మానవత్వం చాటుకున్న జర్నలిస్టులు

12వ ఆవిర్భావ వేడుకల్లో కేక్ కట్ చేసిన జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్

లక్ష్మణ్ నాయకత్వంలో రాష్ట్రంలో బలమైన శక్తిగా అసోసియేషన్

మందమర్రి, జులై 23,మీడియా టుడే. మంచిర్యాల

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ నిరంతరం పోరాడుతోందని టిజెఎ జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజెఎ) 12వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ నేతృత్వంలో ఈ వేడుకలను వైభవంగా చేపట్టారు.ఈ సందర్భంగా వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జర్నలిస్టులు వృద్ధులకు అన్నదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో జిల్లాలోని జర్నలిస్టు నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి వారి ఐక్యతను చాటడంలో టిజెఎ కీలక పాత్ర పోషిస్తోందని నాయకులు పేర్కొన్నారు. సంస్థను రాష్ట్రవ్యాప్తంగా అగ్రగామిగా, బలమైన శక్తిగా తీర్చిదిద్దడంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ అందిస్తున్న సేవలు, క్రమశిక్షణ అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి, వృత్తిపరమైన రక్షణకు టిజెఎ అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిజెఎ జిల్లా నాయకులు సారంగరావు,డేగ ఆంజనేయులు,గట్టయ్య,గా గంగులు ,అమర్నాథ్ రెడ్డి,గౌతం,పురుషోత్తం, ప్రేమ్ జీవన్,సతీష్,వినీత్, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణలో రోడ్డు భద్రతకు కేంద్రం పెద్దపీట

-నిజామాబాద్, జగిత్యాల జిల్లాలో బ్లాక్ స్పాట్ల నివారణకు రూ.1,023 కోట్లు

-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వెల్లడి

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 23 : తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్ల నివారణ, రహదారి భద్రతా చర్యలకు సంబంధించి తాను లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన సమాధానంలో కీలక వివరాలు వెల్లడయ్యాయని ఆయన తెలిపారు. తెలంగాణలో గత కొన్నేళ్లలో ప్రమాదాల ఆధారంగా మొత్తం 1,513 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లు గుర్తించగా, వాటిలో 1,308 బ్లాక్ స్పాట్లకు సంబంధించిన శాశ్వత నివారణ చర్యలు పూర్తయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు. మరో 205 బ్లాక్ స్పాట్లలో శాశ్వత నివారణ చర్యలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని చెప్పారు.నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు ప్రత్యేక ప్రాధాన్యత నిజామాబాద్ జిల్లాలో మొత్తం 78 ప్రమాదకర బ్లాక్ స్పాట్లు గుర్తించగా, వాటిలో 75 ప్రాంతాల్లో నివారణ చర్యలు పూర్తయ్యాయని, మరో 3 ప్రాంతాల్లో చర్యలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా జగిత్యాల జిల్లాలో మొత్తం107 ప్రమాదకర బ్లాక్ స్పాట్లు గుర్తించగా, అందులో 99 ప్రాంతాల్లో నివారణ చర్యలు పూర్తయ్యాయని, మరో 8 ప్రాంతాల్లో పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ ప్రజల భద్రతకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనమన్నారు. నిజామాబాద్ జిల్లాలో జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తన వంతు కృషి కొనసాగుతుందని అర్వింద్ తెలిపారు. చీన-63, చీన-61, చీన-44 పై రోడ్డు భద్రతా పనులు నిజామాబాద్, జగిత్యాల జిల్లాల పరిధిలోని చీన-63, చీన-61, చీన-44 జాతీయ రహదారులపై వంతెనలు, బైపాస్‌లు, రోడ్డు భద్రతా చర్యలతో కూడిన అభివృద్ధి పనులు వివిధ జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమాల కింద ప్రణాళిక, అమలు దశల్లో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని అర్వింద్ తెలిపారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రోడ్డు భద్రతకు కట్టుబడి ఉన్నాం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రహదారులు, సురక్షితమైన ప్రయాణం అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ అర్వింద్ అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తామని తెలిపారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో జాతీయ రహదారుల అభివృద్ధి, బ్లాక్ స్పాట్ల నివారణ, వంతెనలు, బైపాస్‌లు, ఇతర రోడ్డు భద్రతా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.1,023 కోట్లు కేటాయించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా రోడ్డు భద్రతా పనులను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీకి సంఘీభావంగా సంగారెడ్డిలో కాంగ్రెస్ పోరాటం ఉధృతం

హైవే దిగ్బంధం తర్వాత భారీ బైక్ ర్యాలీ... నేడు 1000 మందితో నల్ల టీషర్ట్ ర్యాలీ

రాహుల్ గాంధీ ఆందోళనలు కొనసాగినన్ని రోజులు సంగారెడ్డిలో నిరసనలు ఆగవు: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి. జూలై 23. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆందోళనలను మరింత ఉధృతం చేసింది. ఇప్పటికే ముంబై--హైదరాబాద్ జాతీయ రహదారిపై దిగ్బంధం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు, బుధవారం సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాంనగర్ రామమందిరం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్, బసవేశ్వర చౌక్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, జిల్లా కలెక్టరేట్, న్యూ బస్టాండ్ మీదుగా తిరిగి రామమందిరానికి చేరుకుంది. గంజు మైదానంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. ర్యాలీ అంతటా "రాహుల్ గాంధీకి మద్దతు", "విద్యార్థులపై దాడులు ఆపాలి", "నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అంటూ నినాదాలు మార్మోగాయి.ర్యాలీ అనంతరం మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, ఢిల్లీలో మూడు రోజులుగా వేలాది మంది విద్యార్థులు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అయితే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై పోలీసులతో లాఠీచార్జి చేయించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులకు సంఘీభావంగా ప్రధానమంత్రి నివాసం వద్ద నిరసనకు వెళ్లిన రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని, మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోదీ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని జగ్గారెడ్డి ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ వంటి ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి ప్రధానమంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరైంది కాదని, కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.రాహుల్ గాంధీ ఆందోళనలు కొనసాగినన్ని

రోజులు సంగారెడ్డిలో కూడా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైవే దిగ్బంధం, బుధవారం భారీ బైక్ ర్యాలీ అనంతరం గురువారం వెయ్యి మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నల్ల టీషర్టు ధరించి ఐదు కిలోమీటర్ల భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు విద్యార్థులకు మద్దతుగా ప్రతిరోజూ ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీకి సంఘీభావం తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వరుస ఆందోళనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై దాడికి నిరసనగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 23): ఏఐసీసీ మరియుటీపీసీసీ పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకుఅచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గత మూడు రోజుల క్రితం ఢిల్లీలోని నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో వేలమంది నిరుద్యోగ యువత పైన లాఠీ చార్జ్ చేసి అందులో కొంతమంది నిరుద్యోగ యువకులు చనిపోవడం జరిగింది. వేలమంది గాయపడడం జరిగింది. ఈ వ్యవహారంపై బిజెపి ప్రభుత్వంపై మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసం ముందు శాంతియుతంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిపై అక్రమంగా అరెస్టు చేసి గాయపరిచిభయాందోళనకు గురిచేసిన సందర్భంగా బిజెపి ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి, మరియు కేంద్ర మంత్రులు అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్ గార్ల, దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంపై తిరుగుబాటు మళ్లీ ఈ నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారం పునరావృతం కాకుండా పకడ్బందీగా చట్టాలు అమలు చేసి శిక్షలు కఠినంగా శిక్షించే విధంగా ఉండాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కేంద్రలో బిజెపి పార్టీని గద్దె దింపి తగిన గుణపాఠం చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నిరుద్యోగులు, యువకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,మేధావులు, తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

,-పిడిఎస్‌యు విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

కారేపల్లి సెంటర్లో మానవహారం చేయడం జరిగింది.--అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్ ను ఖండిస్తూ విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలి డిమాండ్ చేస్తూ ఈరోజు పిడిఎస్యు కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సెంటర్ వరకు విద్యార్థులతో భారీ ప్రదర్శన తీయడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన పిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి మస్తాన్ పి ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై జానకి పాల్గొని మాట్లాడుతూ ఉన్నత విద్యలో నెలకొన్న అవినీతి, పరీక్షల అక్రమాలు, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజెపి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన శాంతియుత ధర్నాపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అన్నారు. విద్యార్థులను బలవంతంగా చెదరగొట్టడం, పలువురిని అదుపులోకి తీసుకోవడం అత్యంత ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని దుయ్యబట్టారు.ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. ఆ హక్కును అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలను ప్రయోగించడం తీవ్రంగా ఖండనీయమైనది అన్నారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వారిపై లాఠీలు ఎక్కించడం కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని మరోసారి బహిర్గతం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యలు, పరీక్షల నిర్వహణలో అక్రమాలు, పరిష్కరించకుండా నిరసనలను అణచివేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందన్నారు.విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను వెంటనే ఖండిస్తూ, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, వారిపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, వారి న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాము.సీజెపి ధర్నాపై జరిగిన లాఠీచార్జ్‌పై న్యాయ విచారణ జరపాలి.అరెస్టు చేసిన విద్యార్థులు, యువతను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి.విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలి. శాంతియుత నిరసన తెలిపే రాజ్యాంగ హక్కును పరిరక్షించాలి .కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గాంధీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ కారేపల్లి పిడిఎస్యు మండల కార్యదర్శి సంజయ్ చందు సన్నీ పాల్గొన్నారు.

ఫుడ్ స్టోరేజ్ బిల్లింగ్ శంకుస్థాపన

నేరేడుచర్ల మీడియా టుడే, మండల రిపోర్టర్: జులై 23. మేడారం గ్రామం లో ఫుడ్ స్టోరేజ్ బిల్డింగ్ శంకుస్థాపన చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం గ్రామ సర్పంచి పారేపల్లి సత్యనారాణ నేరేడుచర్ల మున్సిపాల్టీ చైర్మెన్ కొణతం చిన్న వెంకటరెడ్డి ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి ఎం పి వో నాగరాజు, ఏ ఈ కళ్యాణ్ ,మండల పార్టీ వర్కింగ్ ప్రెస్టెడెంట్ కట్ట రామారావు మాజీ చైర్మెన్, ప్రకాష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ సురేష్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా కృష్ణారావు, ఉప సర్పంచ్ పెద్ది సైదులు, వి ఓ అధ్యక్షులు కవిత, వి డి ఏ ఝాన్సీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, రాములు, ముక్కంటి, రాజీవ్, రాకేష్, సురేష్, మల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొనారు

ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఓలకు పూర్తి సహకారం అందిస్తాం: బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మెదక్ పట్టణ నాయకులు పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి బీఎల్ఓలు, బీఎల్ఏ-2లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ మాట్లాడుతూ, మెదక్ పట్టణంలోని 135, 148, 165, 166 బూత్‌లలో బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓటర్ల వివరాలను పూర్తిగా సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఇంకా వివరాలు నమోదు చేయించుకోని వారి సమాచారం తెలుసుకొని పూర్తి చేయడానికి బీఎల్ఏ-2ల ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లకు సమస్యలు లేదా సందేహాలు ఉంటే ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ రాగి రాములు, బీఎల్ఏ-1 నల్లాల విజయ్, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజ్, మాజీ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్, వాణిజ్య విభాగం జిల్లా కన్వీనర్ బజ్జురి భిక్షపతి, అల్లం మధు, అంకం శ్రీనివాస్, సుంకోజి రాజు, ఊరడి విక్రమ్, మేకల దుర్గ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ (ఎన్ ఎం ఎస్) పరీక్ష దరఖాస్తులకు ఆగస్టు 24 వరకు గడువు. డిఇఓ. రమేష్ కుమార్

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 23): 8వ తరగతి ప్రభుత్వ, జెడ్పీ, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు అవకాశం ఈ నెల 24 లోపు గడువు ఉందని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ రమేష్ కుమార్ సూచించారు.దరఖాస్తులు http:// bse.telangana.gov.in ద్వారా సమర్పించాలనిసెప్టెంబర్ 1లోపు ధృవీకరించిన పత్రాలు డీఈఓ కార్యాలయానికి అందజేయాలనిహెచ్ఎం ధృవీకరణ లేని దరఖాస్తులు తిరస్కరించబడతాయని,బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని సూచించారు.దివ్యాంగ అభ్యర్థులు వైద్య ధృవీకరణ పత్రం జతచేయాలనిఆదాయ ధృవీకరణ పత్రం లేకుంటే దరఖాస్తు రద్దు అవుతాయనిఎన్ఎంఎంఎస్ పరీక్ష డిసెంబర్ 1న నిర్వహణగడువులోపు దరఖాస్తు పూర్తి చేయాలని విద్యార్థులు, హెచ్ఎంలకు డీఈఓ విజ్ఞప్తి చేశారు.

పిట్లం ఈద్గా అభివృద్ధికి శ్రీకారం

రూ.5 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల ప్రారంభం

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 23 పిట్లం, జూలై 23: పిట్లం గ్రామంలోని మైనారిటీ ఈద్గా వద్ద రూ.5 లక్షల వ్యయంతో 160 అడుగుల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శ్రీ కుమ్మరి చంద్రశేఖర్ గురువారం ప్రారంభించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మైనారిటీ సోదరుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈద్గా అభివృద్ధికి గ్రామపంచాయతీ కట్టుబడి ఉందన్నారు. ఈద్గా వద్ద మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రార్థనలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ ఉపసర్పంచ్ ఆవైజ్ బేగ్, మజీద్ కమిటీ సదర్ యదుల్, బసీద్, నవీన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్, ఇమ్రాన్, జియా, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం లక్ష్మీ హనుమాన్ ఆలయంలో తాగునీటి సమస్య.. భక్తుల ఇబ్బందులు

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 23 పిట్లం మండల కేంద్రంలోని ప్రసిద్ధ లక్ష్మీ హనుమాన్ ఆలయంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నప్పటికీ, వారికి తాగునీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాకాలంలోనూ, వేసవి కాలంలోనూ ఆలయానికి వచ్చే చిన్నారులు, మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆలయ ప్రాంగణంలో శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యం కల్పించాలని భక్తులు పలుమార్లు కోరినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు.ఆలయంలో చెట్లు, కూర్చునేందుకు బెంచీలు వంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ, అత్యంత అవసరమైన తాగునీటి సదుపాయం లేకపోవడం పట్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాటర్ ట్యాంక్ లేదా వాటర్ కూలర్ ఏర్పాటు చేసి భక్తుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.భక్తుల సౌకర్యాల దృష్ట్యా ఆలయంలో మౌలిక వసతులను మెరుగుపరచి, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు తెలంగాణ బంద్ కు నిరుద్యోగ చేసి పిలుపు



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 23): ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ పోస్టులను 19 వేలకు పెంచాలని కోరుతూ నిరుద్యోగ జేఏసీ నేడు శుక్రవారం రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చింది దీనికి నిరుద్యోగులు విద్యార్థులు మద్దతు ఇవ్వాలని కోరింది. అటు నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ తో పలు విద్యార్థి సంఘాలు నేడు శుక్రవారం తెలంగాణలో విద్యాసంస్థలకు బందు పిలుపునిచ్చాయి.

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అన్నదాన కార్యక్రమానికి 1900 రోజుల మైలురాయి..

నిజామాబాద్ (మీడియా టుడే) జూలై 23... ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం గురువారంతో 1900 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్లపై ఉన్న అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయులు, విధివంచితులకు భోజనం అందజేశారు. ఆకలితో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించాలనే సేవా సంకల్పంతో ప్రారంభమైన ఈ అన్నదాన కార్యక్రమం నేటికి 1900 రోజుల నిరంతర సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణంలో ఎదురైన అనేక పరిస్థితులను అధిగమిస్తూ, సేవనే లక్ష్యంగా ప్రతి రోజు ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ 1900 రోజుల సేవా ప్రయాణం కేవలం ఒక సంఖ్య కాదు. అవసరంలో ఉన్న వారి ఆకలిని తీర్చాలనే మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన ఒక నిరంతర సేవా యజ్ఞం. భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో అన్నదాన కార్యక్రమాన్ని మరింత అంకితభావంతో కొనసాగిస్తామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకురి సాయిబాబు మరియు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం - గణేష్ బిగాల

నిజామాబాద్ (మీడియా టుడే) జూలై 23... స్వర్గీయ రోశయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పాల్గొని రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ... ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, నిజాయితీకి స్వర్గీయ రోశయ్య ఆదర్శప్రాయమైన నాయకుడని అన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, వివిధ శాఖల్లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్గా సేవలందించిన ఘనత రోశయ్య గారిదేనని కొనియాడారు. రాజకీయాలకు విలువలు తీసుకొచ్చిన నాయకుడిగా, పరిపాలనలో తనదైన ముద్ర వేసిన మహనీయుడిగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, నాయకులు కె.వి.పి. రామచందర్ రావు, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్యే దానం నాగేందర్, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత, కోలేటి దామోదర్, తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గారు ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23. విద్యార్థులలో మదక ద్రవ్యాల నిర్మూలన ఉద్దేశ్యంతో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాలు, సింథటిక్ డ్రగ్స్, మత్తు పదార్థాలు మరియు ఇతర నిషేధిత మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం మరియు భవిష్యత్తుపై కలిగే తీవ్ర దుష్పరిణామాల గురించి వివరించారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలు, యువత సమాజానికి దూరంగా ఉండాల్సిన అవసరం, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్సైజ్ సతీష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గులామ్ ముస్తఫా, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానించిన ఈరవత్రి

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 23 : ఆర్మూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ 48వ ఇన్స్టాలేషన్ సెరెమొని కార్యక్రమానికి ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రెసిడెంట్ లయన్ రఫీ గౌహార్, సెక్రెటరీ అంబల్ల తిరుపతి, ట్రెజరర్ సుధీర్ బాబులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ క్లబ్ మంచి పేరు సంపాదించుకుందన్నారు. ఎన్నో ఏళ్లుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, కె.వి.ఆర్, విట్టోబ శేఖర్, బ్యాంకు నవీన్, కర్తన్ నవీన్, సత్తన్న, శ్రీకాంత్ గౌడ్, వినోద్, దినేష్, ముఖేష్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం భూవివాదంలో మరో భారీ ట్విస్ట్

రూ.400 కోట్ల ప్రభుత్వ భూముల వివాదం ఇంకా తేలకముందే ఇండస్ట్రియల్ పార్క్‌కు గ్రీన్ సిగ్నల్

92 మంది అసైన్డ్ రైతుల 66 ఎకరాల భూముల స్వాధీనానికి టీజీఐఐసీ చర్యలు.. ఒకవైపు విచారణలు.. మరోవైపు భూసేకరణతో కలకలం

సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే ప్రతినిధి. జూలై 23. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో గత కొన్ని వారాలుగా రాజకీయంగా, రెవెన్యూ పరంగా తీవ్ర చర్చకు దారితీసిన సర్వే నంబర్--261 భూవ్యవహారం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. దాదాపు రూ.400 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయంటూఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజాప్రతి నిధులు ఉన్నతాధికారులకు వరుస ఫిర్యాదులు చేయడం, జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టడం వంటి పరిణామాల మధ్య అదే సర్వే నంబర్ పరిధిలోని అసైన్డ్ భూముల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కావడం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లోనే హాట్‌టాపిక్‌గా మారింది. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ ఇంకా కొనసాగుతుండగానే, అదే ప్రాంతంలో పరిశ్రమల కోసం భూములను స్వాధీనం చేసుకునే చర్యలు ప్రారంభం కావడం వెనుక ఉన్న కారణాలపై గ్రామస్థులు, రైతులు, రాజకీయ నాయకులు అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఒకవైపు భూముల అసలు హద్దులు, యాజమాన్యంపై అధికారులు సర్వేలు నిర్వహిస్తుండగా, మరోవైపు ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ వేగవంతం కావడం స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది.

రూ.400 కోట్ల భూములపై వివాదం

అన్నారం గ్రామంలోని సర్వే నంబర్--261 గత కొంతకాలంగా వివాదాల కేంద్రంగా మారింది. ఈ సర్వే నంబర్‌లోని వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయనే ఆరోపణలు రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. పత్రికల్లో వరుస కథనాలు వెలువడడంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో భూసర్వేలు, రికార్డుల పరిశీలన, హద్దుల నిర్ధారణ వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. విచారణ ఇంకా పూర్తికాకముందే మరో కీలక పరిణామం చోటుచేసుకోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది.

ఇండస్ట్రియల్ పార్క్ కోసం 66 ఎకరాల భూసేకరణ

రెవెన్యూ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, సర్వే నంబర్ 261/1లోని 66 ఎకరాల అసైన్డ్ భూమిని టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్వాధీనం చేసుకునే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్న 92 మంది అసైన్డ్ రైతులు ఈ భూసేకరణ వల్ల నేరుగా ప్రభావితమవుతున్నారు భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం, గుమ్మడిదల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజల పరిశీలనకు ఉంచినట్లు అధికారులు తెలిపారు. పటాన్‌చెరు--గుమ్మడిదల పారిశ్రామిక కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉన్న ఈ ప్రాంతాన్ని పరిశ్రమల విస్తరణకు అనువైన ప్రదేశంగా ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తోంది. పరిశ్రమలు ఏర్పడితే వేలాది మందికి ఉద్యోగాలు, స్థానికంగా పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

రైతుల ఆందోళన.. జీవనాధారం కోల్పోతామంటూ ఆవేదన,

ప్రభుత్వం ప్రతిపాదించిన భూసేకరణతో 92 మంది అసైన్డ్ రైతుల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. తరతరాలుగా సాగు చేస్తున్న భూములను కోల్పోతే తమ కుటుంబాల భవిష్యత్తు ఏమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసైన్డ్ భూములకు ప్రైవేటు భూముల మాదిరిగానే పరిహారం చెల్లిస్తారా? లేక ప్రత్యేక నిబంధనలు వర్తింపజేస్తారా? పునరావాసం, పునరుద్ధరణ ఎలా ఉంటాయి? కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తారా? వంటి ప్రశ్నలు ఇప్పుడు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. కొంతమంది రైతులు భూముల స్వాధీనానికి సహకరించాలంటే ముందుగా ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇవ్వాలని కోరుతుండగా, మరికొందరు భూములు ఇవ్వబోమని ఇప్పటికే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రతిపక్షాలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని నిలదీస్తుండగా, మరోవైపు అదే ప్రాంతంలో పారిశ్రామిక పార్క్ ప్రతిపాదన రావడం రాజకీయంగా కూడా చర్చనీయాంశమైంది. భూముల అసలు పరిస్థితిపై పూర్తి స్పష్టత రాకముందే భూసేకరణ చేపట్టడం ఎందుకనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. భూముల రికార్డులు, హద్దులు, యాజమాన్యంపై విచారణ పూర్తయ్యాకే తదుపరి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు రెవెన్యూ అధికారులకు అత్యంత సవాల్‌గా మారింది. ఒకవైపు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణను పూర్తి చేయాల్సి ఉండగా, మరోవైపు ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల నిరసనలు, రాజకీయ ఒత్తిళ్లు, చట్టపరమైన అంశాలు, పరిహారం, పునరావాసం వంటి అనేక అంశాలను సమన్వయం చేయాల్సిన బాధ్యత అధికారులపై పడింది, పారిశ్రామిక అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ముందుకు సాగుతుందా? లేక రైతుల ఆందోళనలు భూసేకరణకు అడ్డంకిగా మారతాయా? రూ.400 కోట్ల ప్రభుత్వ భూముల వివాదంపై విచారణ ఎలాంటి నిజాలను వెలికితీస్తుంది? అసైన్డ్ రైతులకు ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేస్తుంది? అనే ప్రశ్నలకు రానున్న రోజుల్లోనే సమాధానం లభించనుంది. ఒక విషయం మాత్రం స్పష్టం... సంగారెడ్డి జిల్లా అన్నారం గ్రామంలోని సర్వే నంబర్--261 భూవ్యవహారం ఇకపై కేవలం రెవెన్యూ వివాదం మాత్రమే కాదు.. రాజకీయంగా, పరిపాలనా పరంగా, పారిశ్రామిక అభివృద్ధి పరంగా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సేవల్లో దేశంలోనే ప్రత్యేకం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల

డా పి పెంటయ్య సేవలు, అనితర సాధ్యం - . మెరుగైన సేవలకు గాను మరింత సాయం అందిస్తాం

. డా బి.బార్బుద్ధే, జాతీయ మాంసం పరిశోధనా కేంద్రం, డైరెక్టర్

కోదాడ, జూలై 23 (మీడియా టుడే)-: కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన జాతీయ మాంసం పరిశోధనా కేంద్రం, డైరెక్టర్ డా బి బార్బుద్ధే . ప్రాంతీయ పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అందిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ సేవలను సవివరంగా తెలుసుకున్న డైరెక్టర్ దేశంలో ఎక్కడా లేని విధంగా పశుపోషకులకోసం లాభసాటి పశుపోషణకు దాతల సహకారంతో నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ ద్వారా అనతికాలంలోనే రైతులకు 15 కోట్ల పైన అదనపు సంపదను సృష్టించడం దేశంలోనే ఒక చరిత్ర అని , అందులోనూ పశుసంవర్ధక శాఖలో ఇలాంటి అద్భుతం ఎంతైనా అభినందనీయం అన్నారు. అంతేకాకుండా కోదాడ పట్టణమే కాకుండా జిల్లా నలుమూలల నుండి, ఇతర జిల్లాలు , పక్క రాష్ట్రం నుండి వస్తున్న జంతువులు వాటికి నిర్వహిస్తున్న అత్యనంత కఠినమైన ఆపరేషన్లు చేస్తుంటే అబ్బురమేస్తుందని, రాష్ట్ర స్థాయిలో సూపర్ స్పెషాలిటీ పశువైద్యశాలలో పది మంది స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా అందించే సేవలు ఒక్కడే అందులోనూ కనీస వసతులు లేని కోదాడ పశువైద్యశాలలో కావలసిన వసతులు పనిముట్లు సమకూర్చుకుంటూ ఎంతటి ఆపరేషన్ అయినా ఉచితంగా చేస్తూ పశువుల ప్రాణ రక్షణ మరియు యజమానుల సంక్షేమం కోసం వృత్తిని ప్రేమిస్తూ అంకితభావంతో అందిస్తున్న సేవలు దేశంలో అందరికీ ఆదర్శనీయం అన్నారు. అనంతరం రైతుల కోసం పశుగ్రాస బ్యాంక్ ఏర్పాటుకు నిధుల మంజూరీకై అసిస్టెంట్ డైరెక్టర్ విన్నవించగా ఆసక్తి గల రాజ రాజ రైతులను గుర్తిస్తే నిధులు మంజూరీ చేస్తామని అలాగే రైతులకు అవగాహనా శిబిరాలకు, ఎంపిక చేయబడిన గ్రామం లో పశుపోషణ తో గ్రామాభివృద్ధి వృద్ధికి మొత్తం గ్రామ కుటుంబాలకు సైతం అవసరమగు నిధులతో సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా , నారాయణపేట జిల్లాల నుండి ఔషధాలకోసం వచ్చిన గొర్రెలపెంపకం దారులతో ముచ్చటించి వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చి పశు ఔషధ బ్యాంక్ లో మందులు తీసుకెళ్లడం చూసి

విస్మయం వ్యక్తం చేశారు కార్యక్రమములో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా బోడేపూడి శ్రీనివాసరావు, జాతీయ మాంసం పరిశోధనా కేంద్రం హైదరాబాద్ ప్రిన్సిపాల్ సైంటిస్టులు డా పి బస్వారెడ్డి, డా. దీపక్ రావుల్, అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, వెటరినరీ అసిస్టెంట్ సర్జన్, డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది పోటు వెంకటేశ్వర రావు, శేషగిరి, సాయికృష్ణ, చిరంజీవి, బడేటి శివ, చంద్రకళ, కర్ణ పాల్గొన్నారు

26 న హాస్టల్ కథల పుస్తకావిష్కరణ సభ

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : కవి, రచయిత, కళాకారుడు, ఉద్యమ నేత కోమాకుల సీతారాములు రచించిన "హాస్టల్ కతలు " పుస్తకావిష్కరణ కార్యక్రమం జులై నెల 26 న ఉదయం, 10. గంటలకు నిర్వహిస్తున్నట్లు బహుజన సాహిత్య వేదిక ప్రకటించింది. హాస్టల్ కథలు పుస్తకావిష్కరణ కార్యక్రమం బ్రోచర్ను భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ఆవిష్కరించారుభక్త రామదాసు కళా క్షేత్రం, ఖమ్మం లో నిర్వహిచే ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత, ఎ. విద్యా సాగర్, ఐ.ఎ.ఎస్., మరో రచయిత భంగ్య భూక్య హాజరు కానున్నారని తెలిపారు. కాళోజి అవార్డు గ్రహీత ప్రముఖ కవి, రచయిత ఆర్. సీతారాం అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమం లో ప్రసిద్ధ సినీ సంగీత దర్శకులు, గాయకులు, గద్దర్ అవార్డు గ్రహీత భీమ్స్ సిసిరోలియో ను ఘనంగా సన్మానించనున్నారుఇంకా ఈ కార్యక్రమం లో ప్రముఖ కవి, రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన్, గేజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, కవి, రచయిత అమ్మిన శ్రీనివాస రాజు పాల్గొనబోతున్నట్లు తెలిపారు. మొగిలి వెంకటేశ్వర్లు సమన్వయ కర్త గా వ్యవహరించే ఈ కార్యక్రమం లో కవి, రచయిత, రాచమళ్ళ ఉపేందర్ పుస్తక సమీక్ష చేయనున్నారు. అనేక సాహితీ సంఘాల, ఉద్యగ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొనే ఈ కార్యక్రమంలో కోమాకుల సీతారాములు దంపతుల సప్తతి ని కూడా నిర్వహించనున్నట్లు బహుజన సాహిత్య వేదిక బాధ్యులు సయ్యద్ ఖుర్షీద్, మద్దెర్ల రమేష్, కోమిరే వెంకన్న, పమ్మి రవి, మావూరి మల్లేశం, బి. ఎల్. వెంకన్న, వజ్రం నాగేశ్వర్ రావు, పంజాల ఐలయ్య పాల్గొన్నారుఈ కార్యక్రమం లో ఉద్యోగ, ఉపాధ్యాయ, సాహితీ సంఘాల బాధ్యులు, ఆ లోచనా పరులు, రచయిత లు, కవులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

మహిళా కార్మికురాలిని విధుల్లోకి తీసుకోవాలి

రేణుక అక్షర మహిళా మండలి - యాజమాన్యం వైఖరిని ఖండించిన మహిళా సంఘం.

మణుగూరు , జులై 23 (మీడియా టుడే): అనారోగ్యం కారణంగా కొద్ది రోజుల పాటు విధులకు హాజరు కాలేకపోయిన మహిళా కార్మికురాలు ను ఎస్ఎంఎస్ ప్లాంట్ యాజమాన్యం అకారణంగా విధుల నుంచి తొలగించిందని ఆరోపిస్తూ రేణుక అక్షర మహిళా మండలి వెంటనే ఆమెను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ప్లాంట్ ఎదుట నిరాహార దీక్ష చేపడతామని మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీవనోపాధి కోసం ప్లాంట్‌లో పనిచేస్తున్న పేద మహిళా కార్మికురాలు అనారోగ్యంతో కొద్ది రోజులు విధులకు హాజరు కాలేకపోవడాన్ని కారణంగా చూపి ఉద్యోగం నుంచి తొలగించడం అమానుష చర్య అని విమర్శించారు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబానికి చెందిన కార్మికురాలిపై యాజమాన్యం ఈ విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ప్లాంట్‌లో కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించిన సరోజ, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన చోట స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. వెంటనే విధుల్లోకి తీసుకుని ఆమెకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన సరోజ,

యాజమాన్యం స్పందించకపోతే మహిళా మండలి ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, ట్రెజరర్ ఎండి షబానా, ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన రేణుకతో పాటు కోరి శ్యామల, దేరంగుల సుజాత, కన్నపురం వసంత, కన్నపురం శైలజ, బాడిశ పార్వతి, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఎరువులు విక్రయ దారుల అరెస్టు

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 23): నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కెళ్ళి ఎరువుల తయారీ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 110 బస్తాలు నకిలీ ఎరువులు, వివిధ రకాల కంపెనీల కాలి సంచులు, మరి ముడీ పదార్థాలు, నగదు, వాహనాలు, స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జగదీష్ తో పాటు మరో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీ లో ఉన్నారని తెలిపారు.

ఎస్ఐఆర్‌లో పాల్గొనండి పటాన చెరు అభివృద్ధిలో భాగస్వాములు కండి

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎస్ఐఆర్ అవగాహన కోసం 30 ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 24 : ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీ లోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు. పటాన్ చెరు శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో పాల్గొనని వారు తమ విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్ చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాల్లోని ప్రతి వార్డు వరకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. అలాగే ప్రార్థనా స్థలాలు, క్రీడా ప్రాంగణాలు, విద్యా సంస్థలు, పార్కులు, మార్కెట్లు, పారిశ్రామిక ప్రాంతాలు తదితర ప్రజా ప్రదేశాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 23

స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని బహుళ జాతి కంపెనీలకు వ్యవసాయ రంగాన్ని అమ్మకూడదని తల పూర్తి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ గారికి ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు , బాల్రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి ముసుగులో అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆచరణలో భారతదేశ సార్వభౌమత్వాన్ని, రైతుల ప్రయోజనాలను అమెరికా యూనియన్ బ్రిటన్ న్యూజిలాండ్ వంటి సామ్రాజ్యవాద దేశాలకు తాకట్టు పెడుతుందని విదేశాల్లో భారీ సబ్సిడీలు పొందిన వ్యవసాయ ఉత్పత్తిలను మన దేశంలోకి స్వేచ్ఛగా డంపు చేయడం ద్వారా స్థానిక రైతుల జీవనోపాధిని దెబ్బతీసే భారీ కుట్రకు మోడీ ప్రభుత్వం తెరలేపిందని అన్నారు ముఖ్యంగా తెలంగాణలోని పత్తి రైతులు , పాల ఉత్పత్తి దారులకు కాకుండా వినియోగదారులకు కూడా తీవ్ర నష్టం కలుగుతుందని వెంటనే మోడీ ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు వ్యవసాయాన్ని తాకట్టు పెట్టకుండా స్వేచ్ఛావాణి ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు నాయకులు సత్యనారాయణ మోకరాల మాజీ సర్పంచ్ వాసుదేవ్, శ్రీనివాసులు దొడ్ల గాలయ్య భీమయ్య పాల్గొన్నారు

శ్రీ కాళికాదేవి బోనాల జాతరకు కంఠరెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వానం

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23

మెదక్ పట్టణంలోని శ్రీ కాళికాదేవి ఆలయంలో ఆగస్టు 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న బోనాల జాతర మహోత్సవాలకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రికను అందజేసి, జాతర మహోత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్ గౌడ్, మల్లూరి. జగదీష్, మెదక్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఏలేశ్వరం బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల వేణు చారి,కోశాధికారి సరాఫ్ కాశీనాథం చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కన్న గారి బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి చెన్నోజు మహేష్ చారి, కోశాధికారి నల్ల నాగుల రాజు చారి, కార్యవర్గ సభ్యుడు శ్రీమన్నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

నీట్ ప్రశ్న పత్రాల లీకేజికి వ్యతిరేకంగా శాంతి యుత నిరసన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, జులై23: రామన్నపేట,ప్రతినిధి

నీట్ (చీజుజు) ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రామన్నపేట పట్టణంలోని జూనియర్ కాలేజ్ సెంటర్‌లో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా,ఏఐసీసీ నాయకత్వం,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని,ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు మానుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరోద్దీన్, డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్,డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ సిరీగిరెడ్డి మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి,పూస బాలకిషన్, కొమ్మాయగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, ఎన్నారం సర్పంచ్ ఎలుగాపురి జనని నర్సింగ్ రావు,బాచుపల్ల సర్పంచ్ భూపాల్,రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్, బత్తుల కృష్ణ గౌడ్,వనం చంద్రశేఖర్,సాల్వేర్ అశోక్, మొహమ్మద్ నాసర్,గుత్త నర్సిరెడ్డి,వెంకటేశం,పైళ్ల వెంకటరెడ్డి,పూస నరసింహ, మాడుగుల జ్యోతి,భైరబోయిన శోభ, అయ్యాడపు కవిత,కేశవ్ దాస్ వెంకటేశం,మహమ్మద్ అక్రమ్,గొరిగే శేఖర్,ఎండి అంజద్,కొమ్ము శేఖర్, స్వామి,సైదాచారి,బండ అంజిరెడ్డి,కోట సుధాకర్, శంబాల వెంకన్న, పిట్టవెంకట్ రెడ్డి,గంపల రామచంద్రారెడ్డి ,ఐలయ్య, కొండ శేఖర్ గౌడ్,వెంకన్న, బత్తుల నవీన్,గురజాల మహేష్ రెడ్డి,ఎండి బషీర్ దౌల,గొలుసుల ప్రసాద్, ఎండి మన్సూర్ అలీ, మహమ్మద్ రిజ్వాన్, లవణం సాయి,లెంకల ప్రవీణ్,మిర్జా ఇనయ తుల్లా బేగ్,మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ - విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే కొట్టివేయాలి

- రాహుల్, ప్రియాంక అరెస్టులను ఖండించిన విఠల్ రెడ్డి - అయోధ్య రామమందిరం నిధులపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ కోరిన కాంగ్రెస్.

భైంసా, జూలై 23 మీడియా టుడే జిల్లా ప్రతినిధి : దిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై విద్యార్థులు జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ఆందోళనకు మద్దతుగా నిర్మల్ జిల్లా భైంసాపట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దిల్లీలో విద్యార్థుల ఆందోళనను అణచివేసేందుకు పోలీసులు లాఠీచార్జి చేయడం, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భైంసాలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నాభావు సాట్టే విగ్రహానికి కూడా పూలమాలలు సమర్పించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక ఆర్డీవో కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. పరీక్షల పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని పేర్కొన్న ఆయన, నిరసన తెలపడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు.

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారిని ఉపేక్షించకూడదన్నారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని ఆయన కోరారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను కొట్టివేసి, వారి భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విఠల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు. దేశంలో విద్య, ఉపాధి, ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. అయోధ్య రామమందిరానికి సంబంధించిన నిధుల్లో రూ.300 కోట్ల అవకతవకలు, దొంగతనం జరిగిందనే ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను దేశ ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఏ అంశమైనా పారదర్శకంగా దర్యాప్తు చేసి, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం బంకిట్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వేణుగోపాల్ చారి మాట్లాడుతూ, దిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న

విద్యార్థుల ఉద్యమం దేశ యువత ఆకాంక్షలకు ప్రతిబింబమని అన్నారు. విద్యార్థుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై కూడా ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయించేలా కృషి చేయాలని, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నీట్ లీకేజీ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నవ సాంకేతికతలతోనే సుస్థిర ఇంధన భవిష్యత్

హోలీ మేరీలో సీఎస్ఐఆర్ జాతీయ సదస్సు

పరిశోధన--పరిశ్రమల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం: డా. ఆరిమండ సిద్ధార్థ రెడ్డి

మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి(జూలై 23): సుస్థిర ఇంధన వ్యవస్థల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత, పరిశోధనలు కీలక పాత్ర పోషిస్తాయని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్) చైర్మన్ డా. ఎ. సిద్ధార్థ రెడ్డి అన్నారు. విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయంతోనే భవిష్యత్ సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు లభిస్తాయని పేర్కొన్నారు. హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) ఆర్థిక సహకారంతో 'ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ యుటిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫర్ సస్టైనబుల్ స్మార్ట్ ఎనర్జీ సిస్టమ్స్' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. చంద్రశేఖర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. పి. నవీన్ కుమార్ ప్రారంభించారు.

స్మార్ట్ ఎనర్జీ రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యం:

మధ్యాహ్న సాంకేతిక సమావేశంలో డా. ఎ. సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ.. ఇంధన రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనలే దేశ ప్రగతికి మూలస్తంభమన్నారు. విద్యార్థులు పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎస్ఐఆర్--నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ జి. వంశీ కృష్ణ మాట్లాడుతూ.. స్మార్ట్ ఎనర్జీ వ్యవస్థలు, యుటిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్, శక్తి సామర్థ్య పెంపు, పునరుత్పాదక ఇంధన వినియోగంలో జరుగుతున్న తాజా సాంకేతిక పరిణామాలను వివరించారు. శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలతో దేశ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. సదస్సుకు డా. ఎం. శరవణన్, డా. డి. ప్రసాద్, మిస్టర్ ఎ. జితేంద్ర సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ముగింపు సాంకేతిక సమావేశంలో ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ డా. ఎం. శైలజ కుమారి ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

22 రోజుల్లో 142 సెల్‌ఫోన్ల రికవరీ బాధితులకు అప్పగింత

రూ.21.84 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు స్వాధీనం -- రాష్ట్రంలో మూడో స్థానంలో మెదక్ జిల్లా పోలీసులు

మెదక్ జిల్లా మీడియా టుడేజూలై 23: మెదక్ జిల్లాలో పోగొట్టుకున్న, చోరీకి గురైన 142 సెల్‌ఫోన్లను కేవలం 22 రోజుల్లో రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్ల మొత్తం విలువ రూ.21.84 లక్షలు ఉంటుందని వెల్లడించారు. తమ మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 2026 సంవత్సరంలో ఇప్పటివరకు మెదక్ జిల్లా పోలీసులు మొత్తం 4,038 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, కమిషనరేట్లను మినహాయిస్తే రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. సెల్‌ఫోన్ రికవరీని మరింత వేగవంతం చేసేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక కానిస్టేబుల్‌ను నియమించి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే CEIR పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడంతో పాటు సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. మొబైల్ ఫోన్ IMEI నంబర్ అందుబాటులో ఉంటే రికవరీ ప్రక్రియ మరింత సులభంగా జరుగుతుందని తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, రైతు బజార్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని సూచించారు. అలాగే సెల్‌ఫోన్ దుకాణాలు, రిపేరింగ్ కేంద్రాల నిర్వాహకులు పాత మొబైల్ ఫోన్ల కొనుగోలు సమయంలో యజమాని వివరాలు, సంబంధిత ధ్రువపత్రాలు, IMEI నంబర్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. చోరీకి గురైన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా మొబైల్ ఫోన్ల రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐలు జార్జ్, రాజశేఖర్‌రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది విజయ్, మహేందర్, వెంకట్ గౌడ్, జిల్లా సీఈఐఆర్ పోర్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజుల బకాయి బీజేపీ లడాయి

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పాల్గొన్న

బీజేపీ యువ నాయకులు - బోల్గం దివాకర్ గౌడ్

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 23

నేడు హైదరాబాద్ లోని నిజాం కాలేజీ సమీపంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్ గారితో సమక్షంలో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా దివాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలోని 15 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయకుండా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బిజెపి ధర్మ యుద్ధం గా పోరాటం చేయడానికి ఒక ఆలోచన ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో విద్యార్థి మరియు నిరుద్యోగ సమస్యలపై పెద్ద ఎత్తున తెలంగాణ బిజెపి పార్టీ మరియు యువ మోర్చా అండగా ఉంటుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటా: శశిధర్ రెడ్డి

అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 24 :

బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి అన్నారు. నల్లూరి హైట్స్ కాలనీలో తన సొంత నిధులతో 210 మీటర్ల సీసీ రహదారి నిర్మాణం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ పడబోనని, కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. బీరంగూడ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన తెలిపారు. కాలనీ వసూలు చుక్క రెడ్డి, నరేందర్ రెడ్డి, రామ్ చేంద్ర రెడ్డి, మురళి, వెంకట్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట్‌లో వీధి కుక్క దాడి

ఆరేళ్ల చిన్నారికి గాయాలు

స్థానికుల్లో భయాందోళన.. చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23:



మెదక్ పట్టణ కేంద్రంలోని నవాబ్‌పేట్‌లో వీధి కుక్క దాడిలో ఆరేళ్ల చిన్నారి గాయపడిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. స్థానికుల వివరాల ప్రకారం, వీధిలో ఆడుకుంటున్న చిన్నారిపై ఒక్కసారిగా ఓ వీధి కుక్క దాడి చేసింది. వెంటనే స్పందించిన స్థానికులు చిన్నారిని కుక్క నుంచి రక్షించి చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారికి వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో నవాబ్‌పేట్ ప్రాంత ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల వీధి కుక్కల సంచారం పెరిగిందని, చిన్నారులు, వృద్ధుల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కేటీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు

-తెలంగాణ అభివృద్ధి, యువత సాధికారతకు కేటీఆర్ కృషి చిరస్మరణీయం - మాజీ ఎంపీ నామ

-ప్రజల పక్షాన నిరంతరం పోరాడే నాయకుడు కేటీఆర్ : మాజీ ఎంపీ నామ

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం (జూలై 24) సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీడియా కు ఒక ప్రకటన విడుదల చేసారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ముఖ్యంగా ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి రంగాల్లో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించి, హైదరాబాద్‌ను ప్రముఖ ఐటీ, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై నిరంతరం గళమెత్తే నాయకత్వం ఆయనదని తెలియజేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరాలు, మొక్కల నాటడం, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, సైకిల్ పంపిణీ, నిరుపేదలకు సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపట్టాలనే కేటీఆర్ ఆలోచన యువతకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. రానున్న రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం కావాలని, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నామ తెలిపారు.

ఘనంగా టీజేఏ 12వ ఆవిర్భావ దినోత్సవం

నిజామాబాద్ (మీడియా టుడే) జూలై 23

రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన నాలుగు సంఘాల్లో ఒకటైన జాతీయ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. టీజేఏ జిల్లా అధ్యక్షుడు,జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు జి.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని మానసిక వికలాంగుల (స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కన్స్ట్రక్షన్) ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు తదితర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రమణారావు, ప్రధాన కార్యదర్శి గోరి నేతృత్వంలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు సాగుతున్నాయని తెలిపారు.కేవలం వృత్తిపరమైన హక్కులకే పరిమితం కాకుండా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలపై స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కన్స్ట్రక్షన్ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ.. టీజేఏ ఆవిర్భావాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం, విద్యార్థులకు నోట్బుక్స్ అందజేయడం వంటి సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు .జర్నలిస్టుల వృత్తిగత భద్రత, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం టీజేఏ అసోసియేషన్ చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని,వారి పోరాటాలు మరింత సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ ప్రతినిధులు కొట్టూరి ప్రమోద్, తమ్మాలి పాండు, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, పి.యశస్వి,పి. మురళీ కృష్ణ, వికాస్ గైక్వాడ్, పులగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు స్పిన్క్లర్ పైపులను అందజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా పతినిధి (జులై 23):

నాగర్ కర్నూలు జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్కర్నూల్ జిల్లా తాడూరు మండలానికి చెందిన రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ నీటి వనాలను సమర్థవంతంగా వినియోగించుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ముఖ్యంగా నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో స్ప్రింక్లర్ల విధానం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడంతో పాటు పంటల దిగుబడి పెంచే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ వనరులను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఆధునిక సాంకేతికను వ్యవసాయంలో అమలు చేయడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చునని సూచించారు. రైతులకు అవసరమైన ప్రతి విషయంలో తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడూరు పిఎసిఎస్ చైర్మన్

రామచంద్రారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ స్థానిక సర్పంచులు ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్

బకాయిలను వెంటనే విడుదల చేయాలి

జీవో నెం. 7, 8, 9లను రద్దు చేసి పాత విధానంలోనే ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలి

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసి విద్యకు బడ్జెట్‌లో 20% నిధులు కేటాయించాలి

జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్ఎఫ్. -విద్యాశాఖకు వెంటనే పూర్తి స్థాయి మంత్రిని నియమించాలి.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 23):

విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు పలు విద్యా సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు నెలల తరబడి విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 7, 8, 9 కారణంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఫెలోషిప్‌లకు దూరమవుతున్నారని ఆరోపించారు. ఈ జీవోలను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే ప్రతి అర్హ విద్యార్థికి ఎలాంటి ఆంక్షలు లేకుండా స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు అనేక చోట్ల శిథిలావస్థకుచేరుకున్నాయని, పైకప్పులుఊడిపోవడం, గోడలు పగిలిపోవడం, వర్షం వస్తే తరగతి గదుల్లోకి నీరు రావడం, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను అత్యవసరంగా మరమ్మతులు చేసి అవసరమైన కొత్త భవనాలు నిర్మించి, అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాణ్యమైన విద్య అందించాలంటే శాశ్వత నియామకాలు చేపట్టడం అత్యవసరమని అన్నారు.విద్యను అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు.ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, వైద్య సేవలు, భద్రత, పరిశుభ్రతతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఫీజు నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేసి, విద్యా హక్కు చట్టం-- 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, "మద్యం శాఖకు మంత్రులు ఉన్నారు కానీ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. తక్షణమే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి" అని డిమాండ్ చేశారు.ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫన్నీ, అర్జున్, చరణ్, యశ్వంత్, అనిల్, రవీందర్, ప్రవీణ్, లక్ష్మణ్, ప్రదీప్ తదితర నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.?వేగంగా నీటి తరలింపు?భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ (ఎన్ ఎస్ పి) మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు.

క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలన-

గురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు.నీటి ఎద్దడికి తావులేకుండా జాగ్రత్తలు,ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు ఊరట ఎల్ నినో ముప్పు పొంచి ఉన్న వేళ, సాగర్ మెయిన్ బ్రాంచ్ ద్వారా గోదావరి జలాలు వైరా చెరువుకు చేరుతుండటంతో ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట లభించినట్లయింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్ ,ఇంటర్ అడ్మిషన్ కు చివరి తేదీ జూలై 28

కోదాడ, జూలై 23 (మీడియా టుడే)-:

14 సంవత్సరాలు వయస్సు నిండిన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రం ఓపెన్ స్కూల్ యందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు జూలై 28 లోగా అడ్మిషన్ పొందగలరని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ సెంటర్ కో ఆర్డినేటర్ ఎండి సలీం షరీఫ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు. పదవ తరగతిలో అడ్మిషన్ కొరకు టిసి ,లేదా రికార్డ్ సీటు ,ఆధార్ కార్డు జిరాక్స్ ,రెండు ఫోటోలు, కుల సర్టిఫికెట్ ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు ,రెండు ఫోటోలు, కులం సర్టిఫికెట్ తో ఈనెల 28 లోగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడ సెంటర్ నందు సంప్రదించి అడ్మిషన్ తీసుకుని, అవకాశాలను

సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. పూర్తి వివరములకు ఫోన్ నెంబర్ 99124 51123 సంప్రదించగలరని తెలియజేసినారు.

వర్షా కాలంలో మన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఉన్న రోడ్ల పరిస్థితి

వర్షా కాలంలో మన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఉన్న రోడ్ల పరిస్థితి . మనకు పట్టాలు ఇచ్చి 20 నెలలు అవుతోంది మున్సిపాలిటీ అధికారులు,మన డబుల్ బెడ్ రూమ్ కాలానికి సంబంధించిన అధికార పార్టీ నాయకులు 20 నెలల నుండి కాలానికి రోడ్లు ఖిఅఖ్ఖిశీఅ(మంజూరు)చేయ బడినవి అని చెప్పడమే తప్ప రోడ్ల పనులు ప్రారంబించింది లేదు. అధికారులు ,మన డబుల్ బెడ్ రూమ్ అధికార పార్టీ నాయకులు కలినివాసులని మభ్య పెడుతున్నారు తప్ప చేసిది ఏమిలేదు. కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి . కాలని లో ఖ్తీవవ్ ఖాఅస్త్రష్ట్రం . సరిగ్గా లేవు, కాలనీలో గడ్డి, పిచ్చి మొక్కలు మొలచి రోడ్లు కూడా కనబడని పరిస్థితి ఉన్నది.మన పక్కన ఉన్నటువంటి రవీంద్రఖని పరిధిలో నిర్మించినువంటి డబుల్ బెడ్ రూమ్ కాలని మన కాలని కంటే మెరుగ్గా ఉంది. మనకంటే వెనుక పట్టాలు ఇవ్వడం జరిగింది.అక్కడ కాలని అంతట జ .జ . రోడ్లు వేయడం జరిగింది. జవత్వతీ ఖాఅస్త్రష్ట్రం,ఖ్తీవవ్ ఖాఅస్త్రష్ట్రం, జ.జ .ఖవఖ్షతీఖ్ లు బోర్ కి కరెంట్ మీటర్లు , బోర్ కరెంట్ బిల్ అన్ని మున్సిపాలిటీ వాళ్ళే పెట్టడం జరిగింది. కాలని వాసులు ఈ విషయాలు అన్ని గమనించగలరు. మన కాలని సమస్యలను మన కాలానికి సంబంధించిన అధికార పార్టీ నాయకులు మన మంత్రి అయన వివేక్ గారి దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదో ఎవ్వరికి అర్థంకాని విషయం. బహుశా వాళ్ళు ఇక్కడ నివాసం ఉండడం లేదు కావచ్చు అనుకంట.

ఈనెల 27న పట్టణంలో దివ్యాంగుల నూతన భవనం ప్రారంభోత్సవం - హాజరుకానున్న మంత్రి

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 23):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని దివ్యాంగుల కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులు నిర్వహించారు ఈనెల తేది 27-7-2026 అచంపేట్ పట్టణ కేంద్రంలో నియోజక వర్గంలోని దివ్యాంగుల నూతన భవనం ప్రారంభోత్సవం ఉందని, అచంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు కమిటీ సభ్యులతో పాటు అన్ని గ్రామాలలో ఉన్న వికలాంగుల సోదరాలు సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అట్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ,,జిల్లా మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వస్తున్నారని, కావున అచ్చంపేట నియోజకవర్గంలోని దివ్యాంగులు తమ సమస్యలను దివ్యాంగుల శాఖ మంత్రికి తెలియజేయుట కొరకు దరఖాస్తు రాసుకొని వచ్చి మంత్రి గారికి తెలియజేయాల్సిందిగా వాడుకోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షులు అవంచ దేవేందర్, అచ్చంపేట టౌన్ అధ్యక్షులు గణేష్ కుమార్,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శంకర్ , ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేశ్వరయ్య, జిల్లా కోశాధికారి గట్టు రఘునందన్ రెడ్డి, లింగాల మండల అధ్యక్షులు ఎండ్ చాంద్ పాషా, బల్మూరు మండలం అధ్యక్షులు రామస్వామి , బల్మూరు మండల కోశాధికారి కుందేటి విజయ్ తదితరులు దివ్యాంగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 23:

బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. ఆర్ గారి 50 వ పుట్టిన రోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఉమ్మడి చందానగర్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి మరియు బొబ్బ చారిటబుల్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిధులుగా 5 ప్రభుత్వం పాఠశాలలో ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్,వేముకుంట ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్,వేముకుంట,ఎం.పి.పి స్కూల్,వేమన వీకర్ సెక్షన్,ఎం.పి.పి స్కూల్,శివాజీ నగర్ బస్తి,ఎం.పి.పి స్కూల్ ఇందిరా నగర్ బస్తి,లలో మొదలగు పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులకు సుమారు 5000 వేల నోట్ బుక్స్,600 పెన్సిల్ బాక్సులు"2 పెన్నులు,పెన్సిల్,స్కేల్,షర్పనర్,రబ్బర్,"మొదలగు సుమారు 3 లక్షల విలువ గల విద్య సామగ్రిని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు బీ.ఆర్ .ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ. ఆర్ 50వ పుట్టిన రోజు సందర్భంగా కానుకగా అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, రాజన్న, ఎం.డి సలీం, చందర్ రావు,నగేష్ రెడ్డి,ప్రమోద్,అంజి,శేఖర్, వంశీ రెడ్డి,రామా రావు,అనంత రెడ్డి,శభన,సునీత,శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేగాం నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు

భైంసా జూలై 23 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:
నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని, అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టులను ఖండిస్తూ భైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నాయకత్వం వహించారు. దేగాం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డిగారి చందు రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు భైంసాకు చేరుకుని నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయడానికి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పరీక్ష లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

పర్యటనలకు, పోటీలకు ఉన్న నిధులు విద్యార్థులకు లేవా?

విద్యాశాఖ రేవంత్ వద్ద ఉన్న ఉపయోగం ఏది -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి..

నిజామాబాదు జులై 23 (మీడియా టుడే ప్రతినిధి): విద్యార్థి పోరుతో దద్దరిల్లిన నిజామాబాద్రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యార్థి పోరు కేక సభ నిర్వహించడం జరిగింది.వేలాదిమంది విద్యార్థులతో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది.విద్యార్థి పోరాట నినాదాలతో ధర్నా చౌక్ ప్రాంతాలు దద్దరిలాయి.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ...కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ రాక చదువులకు దూరమవుతున్నారు.కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెడితే నేను రేవంత్ రెడ్డి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని, అధికారంలోకి వస్తే ఒకేసారి విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 30 నెలలకు కావస్తున్న ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులు చదువులతో చెలగాటమాడు తున్నారు, ఒకసారి సెటిల్మెంట్ రూపంలో చెల్లిస్తామని చెప్పి, మరొకసారి విద్యార్థులు అకౌంట్లోకి వేస్తామని చెప్పి కాలక్షేపం చేస్తున్నారని,కానీ ఫీజు రీయంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్ తీసుకోవడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న బాధలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ,ముఖ్యమంత్రి తరచూ రాష్ట్ర అప్పుల్లో ఉందంటూ విద్యార్థులకు మాత్రమే బకాయిలు ఇవ్వకుండా అందాల పోటీలకు,ఫుట్ బాల్ పోటీలకు, కేరళ పర్యటనలకు ఢిల్లీ పర్యటనకు ఉన్న నిధులు విద్యార్థులు చదువులకు ఎందుకు లేవని? వెంటనే 11 వేల కోట్ల బకాయిలన్నింటినీ ఏకకాలంలో విడుదల చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలకు పిలుపునిస్తాం.అని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రఘురాం మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించేలా ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు ఇవ్వడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు పడుతున్న బాధలు ప్రభుత్వం పట్టించుకోవ డంలేదని,ఓవైపు విద్యార్థులు మరోవైపు కళాశాలల యాజమాన్యాలు కూడా ఫీజు బకాయిలు రాక కళాశాలల నిర్వహణ చేయలేక సిబ్బందికి,జీతాలు ఇవ్వలేక,భవన కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన మాట కట్టుబడి రేవంత్ రెడ్డి స్కాలర్షిప్ కాయలు వెంటనే విడుదల చేయాలని రఘురాం నాయక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కైలాష్,అనూష జిల్లా నాయకులు కుషాల్,కిషోర్,మహిపాల్, నీరజ్,భాను, పవన్,శివ,సన్నీ తదితరులు పాల్గొన్నారు

ఆటో యూనియన్ నూతన కమిటీ సభ్యులు పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన వేళ

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఏటూరు నాగారం సీఐ సూర్యప్రకాష్

ఏటూరునాగారం, జూలై 23 మీడియా టుడే
ఏటూరునాగారం ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడు ఇర్సవడ్ల కిరణ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సీఐ సూర్యప్రకాశ్, ఎస్ఐ మహేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు శాలువాలు కప్పి సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆటో యూనియన్ నూతన కమిటీ సభ్యులను పోలీసు అధికారులకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా సీఐ సూర్యప్రకాశ్, ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం కాకూడదని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇర్సవడ్ల కిరణ్, నాయకులు ముదురుకోళ్ల సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, జులై 23: రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనంలో ఘనంగా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు జరుపుకోవడం జరిగింది ఏ ఐ సి సి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరోద్దీన్, డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్,డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ సిరీగిరెడ్డి మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి,పూస బాలకిషన్, కొమ్మాయగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, ఎన్నారం సర్పంచ్ ఎలుగాపురి జనని నర్సింగ్ రావు,రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్, బత్తుల కృష్ణ గౌడ్,వనం చంద్రశేఖర్,సాల్వేర్ అశోక్, మొహమ్మద్ నాసర్,గుత్త నర్సిరెడ్డి, వెంకటేశం,పైళ్ల వెంకటరెడ్డి,పూస నరసింహ ,మాదుగుల జ్యోతి,భైరబోయిన శోభ, అయ్యాడపు కవిత,కేశవ్ దాస్ వెంకటేశం,మహమ్మద్ అక్రమ్,గొరిగే శేఖర్,ఎండి అంజద్,కొమ్ము శేఖర్, స్వామి,సైదాచారి,బండ అంజిరెడ్డి,కోట సుధాకర్, శంబాల వెంకన్న, పిట్టవెంకట్ రెడ్డి,గంపల రామచంద్రారెడ్డి,ఐలయ్య, కొండ శేఖర్ గౌడ్,వెంకన్న, బత్తుల నవీన్,గురజాల మహేష్ రెడ్డి,ఎండి బషీర్ దౌల,గొలుసుల ప్రసాద్, ఎండి మన్సూర్,అలీ మహమ్మద్,రిజ్వాన్, లవణం సాయి,లెంకల ప్రవీణ్,మిర్జా ఇనయ తుల్లా బేగ్,మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కొరకు అందరం పని చేద్దాం

యస్ ఐ.తేజస్విని



నడిగూడెం, జూలై 23(మీడియా టుడే)-:
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కొరకు అందరం కలిసి పని చేద్దామని యస్ ఐ తేజస్విని కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని, తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకొనుటకు ఇష్టంతో చదువుకోవాలని, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలకు మొదటిసారి విచ్చేసిన ఎస్ఐ తేజస్విని ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఘు శ్రీదేవి, ఉపాధ్యాయులు మేరాజుద్దీన్,కత్తి వెంకటేశ్వర్లు, ఎండి మౌలానా,వేపూరి పర్వతాలు, నవీన్,కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పల్లె దవాఖానకు ఫ్యాన్లు , కుర్చీలు అందించిన ఉపసర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 23
: గురువారం రోజు గాలిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు పల్లె దవాఖానను పర్యవేక్షించి వారికి అవసరం అయినా ఫ్యాన్లు ,కుర్చీలను అందించిన గ్రామ ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్ . ప్రధానోపాధ్యాయులు సిలింగ్ ఫ్యాన్లు మరియు పాఠశాల నేమ్ బోర్డు హైట్ పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేసారు, అలాగే పల్లె దవాఖానలో ఫ్యాన్, కుర్చీలు అవసరం ఉందని దవాఖాన సిబ్బంది తెలుపగా వెంటనే గ్రామ ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్ స్పందించి ప్రాథమిక పాఠశాలలో ఫ్యాన్లు, పల్లె దవాఖాన లో ఫ్యాన్లు, కుర్చీలు అందజేశారు . ఈ కార్యక్రమం లో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎండ్ర ప్రమోద ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి , ఉపాధ్యాయులు బ్రహ్మ చారి, పల్లె దవాఖాన సిబ్బంది కవిత మరియు గ్రామ వార్డు సభ్యులు సుధగోని శ్రీకాంత్, బోలుమాల వరలక్ష్మి - అర్జున్, గ్రామ యువకులు బోలుమాల జెలందర్, పొన్నాల సంతోష్, మంత్రి అరుణ్, ఎండ్ర సాయి గణేష్, కేషవేణి శ్రీనివాస్, మద్దికుంట శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

పంబండ ఆలయ చైర్మన్‌గా రెండోసారి కోట్ల మహిపాల్ రెడ్డి.. అభినందనలు తెలిపిన బడంపల్లి నరేష్

వికారాబాద్ మీడియా టుడే జూలై 23:-

పంబండ ఆలయ చైర్మన్‌గా రెండోసారి ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన శ్రీ కోట్ల మహిపాల్ రెడ్డి గారికి గ్రామ కమిటీ అధ్యక్షులు బడంపల్లి నరేష్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడంపల్లి నరేష్ మాట్లాడుతూ, కోట్ల మహిపాల్ రెడ్డి గారికి మరోసారి ఆలయ చైర్మన్‌గా అవకాశం రావడం వారి సేవా దృక్పథానికి, భక్తుల విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఆయన నాయకత్వంలో పంబండ ఆలయం మరింత అభివృద్ధి చెందడంతో పాటు ఆలయ ఆధ్యాత్మిక వైభవం, ప్రతిష్ఠ మరింత పెరుగుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టడం, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ధార్మిక కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కోట్ల మహిపాల్ రెడ్డి గారు ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ భక్తుల మన్ననలు పొందాలని, పంబండ ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేయాలని కోరుతూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

స్వీయ సంరక్షణతో ఆరోగ్య రక్షణ సాధ్యం: 108 ఈఎంఆర్ఐ

జూలై 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

జరుపుకునే అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ స్వీయ సంరక్షణపై అవగాహన కల్పించింది. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, రక్తపోటు, మధుమేహం వంటి పరీక్షలు చేయించుకోవడం, పొగాకు, మద్యానికి దూరంగా ఉండడం ద్వారా గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి ప్రమాదాలను తగ్గించవచ్చని 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వాహణ అధికారి బి. సుధాకర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108కు కాల్ చేయడం కూడా స్వీయ సంరక్షణలో భాగమే అని ఆయన పేర్కొన్నారు. 6:09 జూఎ, 23/7/2026ర్ ం91 94413 16316:

ఆర్మూర్‌లో హోరెత్తిన జన జాగరణ యాత్ర

సి.పి.ఎస్ రద్దుకై సిద్దుల గుట్ట నుండి భారీ బైక్ ర్యాలీ

అంబేద్కర్ చౌరస్తాలో ఆగస్టు 23 న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 23 :

తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ.పి.ఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన జన జాగరణ యాత్ర 12వ రోజు మధ్యాహ్నం ఆర్మూర్ పట్టణానికి చేరుకుంది. ఆర్మూర్ కు విచ్చేసిన టి.ఎస్.సి.పి.ఎస్.ఇ.యు రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గడ్డం వెంకటేష్, చంద్రకాంత్‌లకు జిల్లా అధ్యక్షుడు విక్రమ్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. యాత్రలో భాగంగా సిద్దుల గుట్ట నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వి వాంట్ ఓ.పి.ఎస్ సాధిద్దాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 23 చలో హైదరాబాద్ పోస్టర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ర్యాలీ అనంతరం స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి క్యాంప్ కార్యాలయానికి నాయకులు చేరుకుని ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో, వారి క్యాంప్ ఇంచార్జ్ కి సీ.పీ.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా సీ.పీ.ఎస్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర సామాజిక అభద్రతకు లోనవుతున్నారు. రాష్ట్రంలో రిటైర్మెంట్ అయిన వారి సంఖ్య 5,000 కు పైగా పెరిగినప్పటికీ, ఏ ఒక్కరికీ కనీసం రూ. 5,000 పెన్షన్ కూడా రాకపోవడం దారుణమని ప్రభుత్వానికి సీ.పీ.ఎస్ ఉద్యోగుల ఐక్యతను తెలియజేసేందుకు ఆగస్టు 23న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని అధికార పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీ.పీ.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రద్దు చేసిన విధంగానే తెలంగాణలో కూడా పాత పెన్షన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గడ్డం వెంకటేష్, చంద్రకాంత్, రాస దయాకర్, వి. లక్ష్మి నారాయణ, పొన్న ప్రవీణ్, శ్రీనివాస్, వినోద్, ఆనంద్ అరవింద్, మహేందర్, మహిళా ఉపాధ్యాయులు శిరీష, నీలిమ, శ్యామలాదేవి, లలిత, సంధ్యారాణి, వాహిని, కృష్ణవేణి, అనూష, నవ్య, సంధ్యలతో పాటు పెద్ద ఎత్తున సీ.పీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పటాన్ చెరు యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో బాలగంగాధర్ తిలక్ జయంతి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 24 :

యువజన వికాస్ సమితి పటాన్ చెరు శాఖ ఆధ్వర్యంలో శ్రీ లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 170 జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఏబీవీపీ నాయకులు వంగరి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన వికాస్ సమితి తీసుకుంటున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆ రోజుల్లో స్వతంత్రం కోసం హిందువులందరి ఒకటి చేయడానికి బాలగంగాధర్ తిలక్ తీసుకున్న గొప్ప నిర్ణయం వినాయక మండపాలను ఏర్పాటు చేసి దీని ఆధారంగా అందరిని సంఘటితం చేసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనే విధంగా స్వతంత్రం కోసం పోరాడిన మహానీయులు బాల గంగాధర్ తిలక్ అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అందరికీ శ్రీ లోకమాన్య బాలగంగాధర్ రెడ్డి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యువజన వికాస్ సమితి అధ్యక్షులు మాట్లాడుతూ శ్రీ లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 1856 లో మహారాష్ట్రలో జన్మించి ఉన్న యువత విద్యలభ్యసించి ఉపాధ్యాయులుగా, పనిచేస్తూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో ఆంగ్లేయుల చేతుల నుండి భారతదేశ విముక్తి కోసం పాత్ర పోషించడంలో స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినాదంతో మరియు స్వదేశీ అనే స్వదేశీ వస్తున్న వాడకం విదేశ వస్తువులు బహిష్కరణ చేయడంలో తన పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు బాలగంగాధర్ తిలక్కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ, సహాయ కార్యదర్శి వై సతీష్ కుమార్, సురేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు డి. శంకర్, ప్రభు, నాగరాజు,అనిల్, ఆంజనేయులు, వెంకటేష్ , గడ్డమీద రమేష్ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి ఆనంద్ ఐపిఎస్ వీడియో కాన్ఫరెన్స్

సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 23.

జిల్లా పోలీస్ కార్యాలయం నుండి హాజరైన ఎస్పి నరసింహ ఐపిఎస్‌సైబర్ మోసాల నివారణ పట్ల తీసుకోవాల్సిన చర్యలు, సైబర్ మోసానికి గురైన డబ్బు బాధితుల అకౌంట్ లో రీఫండ్ చేయడం ముఖ్యాంశాలు గా ఈరోజు తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి శ్రీ సి.వి ఆనంద్ ఐపిఎస్ రాష్ట్ర కార్యాలయం నుండి కమిషనర్లు, ఎస్పీల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించినారు. దీని ద్వారా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు త్వరగా నగదు రిఫాండ్ అయ్యేలా బ్యాంక్ అధికారులు, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేయాలి, సైబర్ మోసాలకు గురి కాకుండా ప్రజలను చైతన్య పరచాలి అన్నారు. గతంలో పోలీసు నక్సలిజం లాంటి అనేక సమస్యలను ఎదుర్కొని పని చేసినది, ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు, డ్రగ్స్ వినియోగం, ఆహార పదార్థాల కల్తీ, రోడ్డు ప్రమాదాలు అనే సవాళ్లు ఉన్నాయి అన్నారు. వీటి నివారణకు పోలీసులు కలిసి కట్టుగా పని చేయాలని డిజిపి గారు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ హాజరయ్యారు. జిల్లాలో సైబర్ మోసాల నివారణకు, ప్రజలను చైతన్య పరచడానికి జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ప్రత్యేక ప్రణాళికను ఎస్పి ఈ సందర్భంగా డిజిపి కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ మోసాల పట్ల అత్యంత పటిష్టమైన నిఘా ఉంచామని ఆయన తెలిపారు. జిల్లాలో సైబర్ సెక్యూరిటీ టీం పని చేస్తుంది, ప్రతి పోలీసు స్టేషన్ నందు సైబర్ వారియర్ పోలీసులు పని చేస్తున్నారు అన్నారు. అమాయక ప్రజలను మోసాలకు గురి చేసి ఆర్థిక నష్టం కలిగిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలను మోసాలకు గురి చేసి ఆర్థిక నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పి హెచ్చరించారు. సైబర్ మోసాల (జఎఎవతీ ఖీతీఖిబఎం) బారిన పడకుండా ఉండడానికి ప్రజలు ఖచ్చితంగా తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు.- అపరిచితులు గుర్తింపు వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి, పిన్, సివివి నంబర్స్ చెప్పొద్దు. ఫోన్, మెయిల్ కు వచ్చే బ్లూ లింక్స్ అనుసరించి డబ్బులు చెల్లించవద్దు.- తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బు వస్తుంది అంటే నమ్మవద్దు. అధికారుల, విఐపి ల ప్రొఫైల్ తో ఉండే సోషల్ మీడియా అకౌంట్స్ నుండి డబ్బు కావాలి, తక్కువ ధరకు ఫర్నిచర్, వాహనాలు ఉన్నాయి అని వచ్చే మెసేజ్ లు నమ్మవద్దు, డబ్బు కట్టవద్దు. బ్యాంక్ ఖాతా, సోషల్ మీడియా అకౌంటాకు విభిన్నమైన, కష్టమైన పాస్‌వర్డ్‌లను వాడాలి. అన్ని ముఖ్యమైన యాప్‌లకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను ఆన్ చేసుకోవాలి. మీ బ్యాంక్ పిన్ (ూ×చీ), పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పకూడదు. బ్యాంకు అధికారులు అని చెప్పినా ఓటీపీ (ూూ) ఎవరికీ ఇవ్వకూడదు. ఎస్ఎంఎస్ (ూమీ), వాట్సాప్, ఈమెయిల్‌లలో వచ్చే లక్కీ డ్రా, ఉచిత ఆఫర్ల లింకులను అనుసరించవద్దు. తెలియని వారు చెప్పిన యాప్‌లను (ఉదాహరణకు ూఅఎణవంఎ, ఎమ్ఖఎఎఅవఎషవతీ) ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదు. డబ్బులు తీసుకోవడానికి క్యూఆర్ (ఖ=) కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం లేదు, కేవలం డబ్బులు పంపడానికే స్కాన్ చేయాలి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఉండే ఉచిత పబ్లిక్ వై-ఫైలను వాడుతూ డబ్బుల లావాదేవీలు చేయకూడదు. ఆధార్ నంబర్, పాన్ కార్డ్, పుట్టిన తేదీ వంటి వివరాలను సోషల్ మీడియాలో పెట్టకూడదు. బిల్ కట్టలేదు, సిమ్ కార్డ్ బ్లాక్ అవుతుంది, పార్సిల్‌లో డ్రగ్స్ దొరికాయి, అక్రమరవాణా లో మీ ఫోన్ నంబర్ దొరికింది అంటూ వచ్చే బెదిరింపు కాల్స్‌ను నమ్మి డబ్బులు పంపకూడదు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే అతి తక్కువ ధరల ప్రకటనలను చూసి ముందే డబ్బులు చెల్లించకూడదు.

ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

మరణించిన, డబుల్, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే, జూలై 23

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ 86 శాతం పూర్తయిందని తెలిపారు. మరణించిన, డబుల్‌గా నమోదైన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, గైర్హాజరుగా ఉన్న ఓటర్ల వివరాలను విడివిడిగా జాబితాల రూపంలో సిద్ధం చేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. 2002 ఓటరు జాబితా నుంచి ఇప్పటి వరకు గుర్తింపు కాని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, వారిని గుర్తింపు ప్రక్రియలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే గుర్తించిన ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలు, లోపాలను క్షుణ్ణంగా పరిశీలించి సరిదిద్దాలని పేర్కొన్నారు. చనిపోయిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, డబుల్‌గా నమోదైన ఓటర్ల పేర్లను తొలగించే ముందు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి ధృవీకరణ నిర్వహించాలని, అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సంతకాలు తీసుకున్న తర్వాతే సంబంధిత ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కులవృత్తులను కాపాడుదాం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం

మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మీడియా టుడే,జూలై 23/ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా కాలనిలో సంప్రదాయ పద్ధతిలో వెదురు తట్టలు, బుట్టలు అల్లుతూ జీవనం సాగిస్తున్న ఓ కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి వృత్తి విధానం గురించి ఆసక్తిగా తెలుసుకుంటూ కొంతసేపు స్వయంగా తట్టలు, బుట్టలు అల్లేందుకు ప్రయత్నించి వారితో ముచ్చటించారు. అనంతరం వారు తయారు చేసిన రెండు తట్టలను కొనుగోలు చేసి తమ ప్రోత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కులవృత్తులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కాలానుగుణంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరగడంతో సంప్రదాయ వృత్తులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించే వెదురు ఉత్పత్తులను ప్రజలు ఎక్కువగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, సంప్రదాయ కులవృత్తులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని అన్నారు. ఇలాంటి వృత్తులపై ఆధారపడిన కుటుంబాలను ప్రోత్సహించడం ద్వారా వారి జీవనోపాధికి భరోసా కల్పించవచ్చని చెప్పారు. ప్రతి కుటుంబం ప్లాస్టిక్‌కు బదులుగా వెదురు, సహజసిద్ధమైన ఉత్పత్తులను వినియోగిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు కులవృత్తుల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ స్వదేశీ, సంప్రదాయ ఉత్పత్తులను ఆదరించి కులవృత్తులను గౌరవించాలని, వాటి పరిరక్షణలో భాగస్వాములు కావాలని మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

పలు టీవీవీపీ ఆసుపత్రులకు కొత్త మెడికల్ సూపరింటెండెంట్లు

సీనియారిటీ ప్రాతిపదికన ముగ్గురు రెగ్యులర్ వైద్యుల నియామకం -- జిల్లా కలెక్టర్ ఉత్తర్వులుభద్రాద్రి కొత్తగూడెం మీడియా టుడే;-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని ఆసుపత్రుల్లో పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్ ఐఏఎస్ సీనియారిటీ ప్రాతిపదికన ముగ్గురు రెగ్యులర్ వైద్యులను మెడికల్ సూపరింటెండెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల నిర్వహించిన వైద్యుల రీ-డిప్లాయ్‌మెంట్ ప్రక్రియలో పలువురు రెగ్యులర్ వైద్యులు పాల్వంచ, ఇల్లందు, బూర్గంపాడు ఆసుపత్రులకు నియమితులయ్యారు. దీంతో ఆయా ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సీనియర్ రెగ్యులర్ వైద్యులను సీనియారిటీ ప్రాతిపదికన మెడికల్ సూపరింటెండెంట్లుగా నియమించారు.

నియమితులైన వైద్యులు:

డా. ఎం. ముక్కంటేశ్వరరావు, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రిక్స్) --,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ,పాల్వంచ డా. కె. చంద్రశేఖర్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) -- ఏరియా ఆసుపత్రి యెల్లందు డా. జి. ప్రసాద్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (అనస్థీషియా) -- కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బూర్గంపాడు సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) డా. జి. రవి బాబు మాట్లాడుతూ, "అనుభవజ్ఞులైన రెగ్యులర్ వైద్యులకు పరిపాలనా బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆసుపత్రుల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయి. ప్రజాకేంద్రిత వైద్య సేవలే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. నూతనంగా నియమితులైన మెడికల్ సూపరింటెండెంట్లకు అభినందనలు తెలియజేస్తూ, ఆయా ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పూర్తి సహకారం అందించి ఆసుపత్రుల అభివృద్ధికి తోడ్పడాలని డా. రవి బాబు కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు

రాజకీయ పార్టీలు సహకరించాలి

- కలెక్టర్ ఖుష్బూ గుప్తా.

మహబూబ్‌నగర్, జూలై23(మీడియా టుడే ప్రతినిధి):- జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్ఐఆర్ పురోగతి, గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లాలో జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్ నగర్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎస్ఐఆర్ డిజిటైజేషన్ వేగంగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 79.62 శాతం డిజిటైజేషన్ పూర్తికాగా, మొత్తం ఏనుమరేషన్ ఫారాల స్వీకరణ, పరిశీలన పురోగతి 86.55 శాతానికి చేరిందని వెల్లడించారు. ఎన్నికల సంఘం ఏనుమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడంతో ప్రజలకు ఫారాలు సమర్పించేందుకు అదనపు అవకాశం లభించిందన్నారు. ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లు, బి.ఎల్. ఓ లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ఫీల్డ్ సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ అవసరమైన శాఖల సమన్వయంతో పనులు చేపడుతున్నామని చెప్పారు.పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 1,200 మందికి పైగా ఓటర్లు ఉంటే ప్రత్యామ్నాయ పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ.ఆర్.ఓ లకు సూచించినట్లు చెప్పారు. పోలింగ్ స్టేషన్ల స్థానాలు, ఒకే ప్రాంగణంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలను నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.జిల్లాలో ఓటర్ల మొబైల్ నంబర్ల నవీకరణ పూర్తయిందని, వీఐపీ ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సేకరించాలని ఈ.ఆర్.ఓలు, బి.ఎల్.ఒలకు సూచించినట్లు తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాలు అందని వారి ఫిర్యాదులను పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారికి ఫారాలు అందజేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జాబితాలో పేరు లేని వారు ముసాయిదా ఓటరు జాబితా విడుదల అనంతరం ఫారం-6 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు .మరణించిన ఓటర్ల వివరాలను కుటుంబ సభ్యుల ధృవీకరణతో నమోదు చేసి, సంబంధిత ఫారాల ఆధారంగా మాత్రమే తొలగింపు ప్రక్రియ చేపడుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. 85 సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలను కూడా మరోసారి క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని బీఎల్‌వోలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన వారు మళ్లీ భౌతికంగా ఫారం ఇవ్వాల్సిన అవసరం లేదని, బి.ఎల్.ఓ లు కేవలం క్షేత్రస్థాయిలో వివరాలను ధృవీకరిస్తారని చెప్పారు. డూప్లికేట్ నమోదులను గుర్తించే సౌకర్యాన్ని బి.ఎల్.ఓ లాగిన్‌లలో అందుబాటులోకి తీసుకువచ్చామని, పూర్తిస్థాయి విచారణ అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల పేర్ల తొలగింపు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఒకే ఇంటి నంబర్‌పై అధిక సంఖ్యలో దరఖాస్తులు, డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, అనామలీల పరిష్కారం, కుటుంబ సభ్యులను ఒకే పోలింగ్ స్టేషన్‌లో కొనసాగించే విధానం, ఆగస్టు 3 తర్వాత చేపట్టే ప్రక్రియపై పలు సందేహాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లను నేరుగా తొలగించబోమని స్పష్టం చేశారు. సంబంధిత ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం మాత్రమే మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, గుర్తించలేని ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశం ఎన్నికల జాబితాను ప్రక్షాళన చేయడమేనని, ఆగస్టు 3తో ప్రస్తుత ప్రక్రియ ముగిసిన తర్వాత ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, అనంతరం ప్రజలు, ంజకీయ పార్టీలు అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించవచ్చని వివరించారు. అనుమానాస్పద నమోదులు, అసాధారణ దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి ఆధారాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ బీఎల్ఏలకు సూచనలు చేసి, క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఎన్నికల డి.టి. జాఫర్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరామ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బాగ వర్షాలు కురవాలని హుస్నాబాద్ లో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన: మంత్రి పొన్నం ప్రభాకర్చిగురుమామిడి మండల రిపోర్టర్

మీడియా టుడే , జూలై 23 :

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ అయ్యప్ప ఆలయంలో 108 మంది రుత్విక్కులతో, 21 హోమగుండాలతో నిర్వహించిన శ్రీ వారాహి మూల మంత్ర హోమ మహాయజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి,108 కలశాలతో మరకత శివాలయంలో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొని రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, జలాశయాలు నిండిపోవాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రైతాంగం ఆందోళన చెందుతోందన్నారు. అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయం పుంజుకోవాలని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల సంక్షేమంతో పాటు "సర్వేజనా సుఖినో భవంతు" అనే భావనతో సమాజ శ్రేయస్సు కోసం కూడా ప్రార్థించాలని మంత్రి పిలుపునిచ్చారు. రైతు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రైతు బాగుంటేనే వ్యాపారులు, కార్మికులు, చేతివృత్తులవారు సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.వారాహి అమ్మవారి కృపాకటాక్షంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని, ప్రతి ఇంట

ఆనందం వెల్లివిరియాలని మంత్రి కోరుకున్నారు.ఈ మహాయజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వేద పండితులు నిర్వాహకులు,యజ్ఞ దంపతులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో తీసుకోవాల్సిన చర్యలపై . సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , జూలై 23

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై మూడు జిల్లాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది , మంత్రి మాట్లాడుతూ . హుస్నాబాద్ పీఠభూమి ప్రాంతం ఇక్కడ మామలు సమయాల్లోనే వర్షాలు ఇబ్బందులు ఉంటాయి.అయితే ఈసారి ఎల్ నినో నేపద్యంలో ప్రజలకు ఇబ్బందు లు లేకుండా జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకునేలా సమావేశం ఏర్పాటు చేశామని,సమస్య రాకముందే ఏం చేయాలనేదనిపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. అన్నారు వచ్చే జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారుఇప్పటికే ఈ విపత్తు పై అన్ని జిల్లాల్లో ఇంచార్జి మంత్రుల ద్వారా సమీక్షలు చేసుకోవడం జరిగింది.ప్రతి డిపార్ట్మెంట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని కోఆర్డినేట్ చేసుకోవాలి సంక్షన్ అయి ప్రారంభం కాని పనులు వేగంగా పూర్తి చేయాలిగత ఏడాది శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసుకున్నాం ఏడాది కాలంలోనే ఇప్పుడు భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి పీజీ మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి కరీంనగర్ హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి.అక్కన్న పేట హుస్నాబాద్ విస్తరణ పనులు జరుగుతున్నాయి హుస్నాబాద్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు తంగలపల్లి గ్రామాల్లో వేగంగా జరుగుతున్నాయి నియోజకవర్గం అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండేలా అగ్రగామిగా నిలబెట్టేలా అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని. మంత్రి అన్నారు

శిథిలావస్థలోని నీటిపారుదల శాఖ కార్యాలయం స్థలం డంపింగ్ యార్డుగా మారింది

- మున్సిపల్ సిబ్బంది నిద్రపోతున్నారా? : బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్

చెత్త కుప్పలతో దుర్వాసన.. -వ్యాధుల భయం ఎనీటిపారుదల శాఖ స్థలాన్ని రక్షించి ఆటస్థలంగా అభివృద్ధి చేయాలిలి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి
జులై 23(మీడియా టుడే)

నర్సంపేట పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయ స్థలంలో చెత్తను విచ్చలవిడిగా వేయడంతో ఆ ప్రాంతం డంపింగ్ యార్డును తలపించేలా మారింది. పక్కనే ఉన్న హనుమాన్ దేవాలయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు మరియు బాటసారులు వర్షాకాలంలో చెత్త నుంచి వెలువడుతున్న దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చెత్త కారణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదా? వారు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు.అలాగే, శిథిలావస్థలో ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయ స్థలాన్ని అక్రమార్కుల కబంధ హస్తాల నుంచి వెంటనే రక్షించి, ఆ స్థలానికి చుట్టూ బలమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా, ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి పక్కనే ఉన్న హనుమాన్ దేవాలయ పాఠశాల విద్యార్థుల కోసం ఆటస్థలంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పిల్లలకు ఆటస్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ స్థలాన్ని ప్రజాప్రయోజనాలకు వినియోగించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.తక్షణమే చెత్తను తొలగించి పారిశుధ్య చర్యలు

చేపట్టడంతో పాటు, శిథిలావస్థలో ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయ స్థలాన్ని రక్షించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, హనుమాన్ దేవాలయ పాఠశాల విద్యార్థుల ఆటస్థలంగా అభివృద్ధి చేయాలని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ డిమాండ్ చేశారు.

ఆగస్టు 1 నుంచి నూతన కమిటీ ఆధ్వర్యంలో వనదుర్గ భవాని గోశాల నిర్వహణ

పారదర్శకంగా గోశాల నిర్వహణకు చర్యలు గోసేవకుల సహకారం కోరిన కమిటీ

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 23:

మెదక్ సమీపంలోని పెద్దబాయి తండాలో ఉన్న శ్రీ వనదుర్గ భవాని గోశాలలో గురువారం నూతన కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆగస్టు 1వ తేదీ నుంచి నూతన కమిటీ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ, గోశాల నిర్వహణ చేపట్టనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా గోశాలలో పనిచేసే సిబ్బంది వేతనాలు, గోవులకు అవసరమైన పశుగ్రాసం, ఇతర నిర్వహణ వ్యయాలపై కమిటీ సభ్యులు చర్చించారు. అలాగే గోశాల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకత పాటిస్తూ, గోవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.రెండు, మూడు రోజుల్లో మెదక్ పట్టణంతో పాటు కొల్చారం, పాపన్నపేట, మెదక్, హవేలీఘనపూర్ మండలాల్లో కమిటీ సభ్యులు, గోసేవకులు పర్యటించి ఇప్పటివరకు గోశాలకు సహకరించిన దాతలను, భవిష్యత్తులో సహకరించదలిచిన వారిని కలిసి గోశాల నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయనున్నట్లు తెలిపారు.ఇకపై గోశాలకు వచ్చే భక్తులు గోవులకు అరటిపండ్లు, రొట్టెలు తీసుకురావద్దని కమిటీ విజ్ఞప్తి చేసింది. గోశాల పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతా ఏర్పాటు చేయనున్నందున, విరాళాలను నేరుగా వ్యక్తులకు కాకుండా అధికారిక ఖాతా ద్వారానే అందించాలని సూచించింది. గోశాల నిర్వహణలో అవినీతికి తావులేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలేరు బైపాస్‌లో మాజీ మంత్రి కేటీఆర్‌ని కలిసిన వార్డు సభ్యుడు కర్రె చంద్రశేఖర్

మీడియా టుడే, జూలై23/ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బైపాస్ రోడ్ లో హనుమకొండకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్,బిఆర్ఎస్వి మండలం అధ్యక్షులు ఒగ్గు మల్లేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారు పేరు అడగగా కర్రె చంద్రశేఖర్ అని చెప్పాడు కర్రే వెంకన్నకు ఏమవుతావు అని అడగక తమ్ముడిని అని చెప్పారు. వెంకన్నను అడిగిన అని చెప్పు అని ప్రేమతో భుజం తట్టి వెళ్లారు.

స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించిన అయ్యప్ప శ్రీనివాస్

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 23 :

ఆర్మూర్ పట్టణంలోని అయ్యప్ప శ్రీనివాస్ మిత్రుడు క్లాస్‌మేట్ అయినటువంటి ఇట్టేడి లింగారెడ్డి, తండ్రి ధేగం సర్పంచ్ ఇటీవల పరమపదించడంతో, అయ్యప్ప ఫౌండేషన్ సభ్యులతో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా భగవంతుడు ఆ దివంగత ఆత్మకు శాంతిని ప్రసాదించాలని, మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, షేర్ ఒడ్డెన్న లింగారెడ్డి, వజ్ర ఒడ్డెన్న, మణిదీప్, గంగ శీను, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడిపంటలసాగుపై రైతులుదృష్టిసారించాలి

కట్టుకాచారం వ్యవసాయ విస్తీర్ణ అధికారి బి. శిరీష

నేలకొండపల్లి,జులై 23 మీడియా టుడే ప్రతినిధి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కట్టుకాసారం క్లస్టర్ అధికారి బి. శిరీష సూచించారు గురువారం నేలకొండపల్లి మండలంలోని కట్టుకాసారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సైదయ్య అధ్యక్షతన వర్షాభావపరిస్థితులు,(పత్యమ్నాయ పంటలు అనే అంశంపైగ్రామ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వరి, మొక్కజొన్న, మిరప వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండాలని సూచించారు.వాటికి బదులుగా కందులు,పెసర్లు,మినుములు,జొన్నలు,సజ్జలు, వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించవచ్చని తెలిపారు. రైతులు వరి సాగు చేసి నష్టపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు,రైతులు,పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులో గుంతల పూడ్చివేత ప్రజలకు ఊరట

ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి ఆదేశాలతో కంకర వేయించిన 9వ వార్డు కౌన్సిలర్ బాణాపురం రాజు

నారాయణఖేడ్: : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డుపై గుంతలు ఏర్పడి, బురదతో రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు 9వ వార్డు కౌన్సిలర్ బాణాపురం రాజు బైపాస్ రోడ్డులోని గుంతలను కంకరతో పూడ్చించారు. దీంతో రహదారిపై రాకపోకలు కొంతమేర సులభతరమయ్యాయి.రోడ్డు మరమ్మతులు చేపట్టిన కౌన్సిలర్ బాణాపురం రాజుకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. శాశ్వతంగా రహదారి మరమ్మతులు చేపట్టాలని వారు అధికారులను కోరారు.

ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా 23

:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు చామల యువసేన నాయకులు హీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు పండ్లు,కేకు పంపిణీ చేశారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు నిరంతరం సేవ చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ రెడ్డి బోయిపల్లి అచ్చిరెడ్డి, గోపె ఎల్లయ్య, సుబ్బురు సిద్దేశ్, సిలువేరు శ్రీను, గోపి నరసింహ, ప్రవీణ్, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల జాగ్రత్త

- ఎస్సై మధుసూదన్ రెడ్డి

సంగారెడ్డి మీడియా టుడే జూలై 23:-

సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, ్రూ, జఎఎ, ఖూ×్రూ×చీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు, ఇ= కోడ్‌లు స్కాన్ చేయడం, పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని చెప్పే ప్రకటనలను నమ్మడం, డిజిటల్ అరెస్ట్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సోషల్ మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే సమయంలో వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచాలని, తెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయరాదన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెరగడం ద్వారా మాత్రమే ఆన్‌లైన్ మోసాలను అరికట్టడం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ కుటుంబ సభ్యులు, విద్యార్థులు, వృద్ధులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి కోరారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు - మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుంటే చదువులు కొనసాగేదెలా?: రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహమాన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 23):

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేపట్టిన ఆందోళనలో విద్యార్థులు, నాయకులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహమాన్ మాట్లాడుతూ,... పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోతే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడం కష్టమవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సింది పోయి వాటి సంఖ్యను తగ్గించే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమన్నారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అన్వర్ మాట్లాడుతూ,... విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మాలతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు మహేష్, అజీమ్, కృష్ణ, యాకూబ్, శ్రీకాంత్, చరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేత

రాయికల్-మీడియా టుడే జూలై 23:



రాయికల్ మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన కొంపెల్లి జానయ్య తలలో కణితితో ఇబ్బందులు పడుతున్నారు. జానయ్య ఆరోగ్య పరిస్థితిని సర్పంచ్ తాళ్లపల్లి రాధిక శ్రీరామ్ గౌడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా....స్పందించిన ఎమ్మెల్యే చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేపించి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జానయ్యకు అందజేశారు. ఎల్ఓసి మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాయికల్-మీడియా టుడే-జూలై 23:

రాయికల్ పట్టణంలో 11 కేవీ నిర్వహణ పనులు, నూతన ట్రాన్స్‌ఫార్మర్ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రభుత్వ ఆసుపత్రి, రామాజీపేట రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ ఏఈ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రమాదం ఆపడానికా.... జరిగేందుకా...?



రాయికల్-మీడియా టుడే-జూలై 23:

రాయికల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో తాగునీటి పైపులైను వాలు వద్ద బోర్డు ప్రమాదకరంగా ఉంది. పాఠశాల విద్యార్థులు, వాహనదారులు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. రాత్రి సమయంలో, వర్షంలో ద్విచక్ర వాహనదారులు, సైకిల్ పై వెళ్లే విద్యార్థులకు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పట్టణ వాసులు భయందోళన చెందుతున్నారు.

ములుగు జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ ఈ-కేవైసీ (వ-ఖ్జ) తప్పనిసరి

రేషన్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండటానికి వెంటనే (వ-ఖ్జ) పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా జులై23(మీడియా టుడే)

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం (చీఖీూూ) మరియు రాష్ట్ర ఆహార భద్రతా కార్డుల (ఖీూజ) కింద నమోదైన లబ్ధిదారులందరికీ ఈ-కేవైసీ (వ-ఖ్జ) సరిచూడటం తప్పనిసరి చేసినట్టు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.రేషన్ కార్డులో పేరు నమోదైన ప్రతి ఒక్కరూ తమ బయోమెట్రిక్ ప్రామాణీకరణను (ఆధార్ ఇ-కేవైసీ) పూర్తి చేయాలి. ప్రజలు కింది మార్గదర్శకాలను గమనించవలసిందిగా సూచించడమైనది:లబ్ధిదారులుఈ-కే వైసి ప్రక్రియను పూర్తి చేయడాని తమ సమీపంలోని చౌక ధరల దుకాణాన్ని (రేషన్ షాప్) సందర్శించగలరు మరియు ఏ విధమైన రుసుము చెల్లించవలసిన అవసరం లేదు మరియు లబ్ధిదారులు తమ అసలు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డును రేషన్ షాపుకి తీసుకెళ్ళాలి. కార్డులో ఉన్న ప్రతి కుటుంబ సభ్యుడు ఇ-పాస్ యంత్రంపై వ్యక్తిగతంగా తమ వేలిముద్రలను వేయాలి.నిర్దేశిత గడువు అనగా తేది.31.07.2026 లోపు లబ్ధిదారులు ఈ-కేవైసీ పూర్తి చేయకపోతే, వారి యూనిట్ తొలగించబడుతుందిమరియు ఆ వ్యక్తికి పంపిణీ చేసిన రాయితీ సరకుల సరఫరా నిలిపివేయబడుతుంది.ప్రతి నెల ఇచ్చే ఉచిత/రాయితీ రేషన్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండటానికి పౌర సరఫరాల శాఖకు సహకరించి, గడువు ముగిసేలోపు వెంటనే తమ రేషన్ షాపును సందర్శించి ఈ-కేవైసీ ప్రామాణీకరణను పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం లబ్ధిదారులందరికీ తెలియజేయనైనది.

జర్నలిస్టులు సమాజానికి సేవ చేసే బాధ్యతను చేపట్టాలి

సీనియర్ పాత్రికేయులు విరువెంటి ప్రహ్లాద్ -అక్రిడేషన్ కమిటీ సభ్యులు దస్తగిరి..

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవం ప్రతినిధి జూలై 23

కల్వకుర్తిలో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.సమాజ సేవే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు,జర్నలిస్టుల సంక్షేమంపై అవగాహన కల్పిస్తూ సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని టీజేఏ సేవలను అభినందించారు. జర్నలిస్టులు కేవలం వార్తలను అందించే వారే కాకుండా సమాజానికి సేవ చేసే బాధ్యతను కూడా నిర్వర్తించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టు ప్రహ్లాద్, నాగర్ కర్నూల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దస్తగిరి, కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శివరాం, శ్యామ్ సుందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన అతిథులు, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.కార్యక్రమం అనంతరం సీనియర్ జర్నలిస్టు ప్రహ్లాద్‌తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా టీజేఏ నాయకులు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దస్తగిరిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారి జర్నలిజం సేవలను కొనియాడుతూ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్, బీమా, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలమని, ప్రతి ఒక్కరూ సంఘ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన సీనియర్, యువ జర్నలిస్టులు, టీజేఏ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా టీజేఏ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టీజేఏ నాయకులు మహమ్మద్ యూసుఫ్ బాబా, ప్రసాద్ గౌడ్,తస్లీమొద్దీన్, చిగుళ్లపల్లీ మధు,యాదగిరి, హాసన్, అశోక్ గౌడ్, బాల్ రాజు,ఆవ గణేష్,హబీబ్, కంఠం దామోదర్, బాల చందర్, బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నూతన జనరేటర్ ప్రారంభం

నిర్మల్ కలెక్టరేట్; (మీడియా టుడే) జూలై 23, 2026

జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన జనరేటర్‌ను జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) రాథోడ్ రమేష్ గురువారం ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, విద్యుత్ అంతరాయాల సమయంలో కూడా కలెక్టరేట్‌లోని కార్యాలయాల పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు ఈ నూతన జనరేటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ్, సిబ్బంది పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక, మొరం రవాణా కు అనుమతులు తప్పనిసరి

ఈ-సాండ్ పోర్టల్ ద్వారానే అనుమతులు పొందాలి

టోకెన్ విధానం, క్యూ ఆర్ కోడ్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలి

టోకెన్ లేకుండా ఒక్క లోడ్ కూడా రవాణా చేయరాదు -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ,జూలై 23, మీడియా టుడే:-

జిల్లాలో ఈ-సాండ్ పోర్టల్ అమలు, ఇసుక, మొరం సరఫరా విధానం, టోకెన్ వ్యవస్థ అమలుపై డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మైనింగ్, రవాణా, నీటి పారుదల, తదితర శాఖల అధికారులతో గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనులకు కూడా అవసరమైన ఇసుక, మొరం అనుమతులను తప్పనిసరిగా ఈ-సాండ్ పోర్టల్ ద్వారానే పొందాలని తెలిపారు. జిల్లా కమిటీ నిర్ణయించిన రేట్ల ప్రకారం మొరం ధర ప్రతి క్యూబిక్ మీటర్‌కు రూ. 95, ఇసుక ధర ప్రతి క్యూబిక్ మీటర్‌కు రూ. 300గా నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మొత్తాలను ముందస్తు చెల్లింపులతో అనుమతులు ఈ - సాండ్ పోర్టల్ ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. జనగాం జిల్లా ఈ-సాండ్ (వ-ఖుఅ) పోర్టల్ అమలులో రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఏ జిల్లాలో కూడా లేని విధంగా ఇసుక, మొరం అనుమతుల ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోందన్నారు.ఇసుక రీచ్‌ల వద్ద పోలీసు, రెవెన్యూ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు.జిల్లాలో ఇసుక, మొరం వినియోగం పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ-సాండ్ పోర్టల్ ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి, ఇసుక, మొరం సరఫరాలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని సూచించారు. ఇసుక, మొరం రవాణా ప్రక్రియలో టోకెన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి వాహనానికి క్యూ ఆర్ కోడ్ ఆధారిత ధృవీకరణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్యూ ఆర్ కోడ్‌ను ఎప్పటికప్పుడు స్కాన్ చేసి, సమాచారం నేరుగా సర్వర్‌కు చేరే విధంగా వ్యవస్థను రూపొందించాలని సూచించారు.టోకెన్ లేకుండా ఏ ఒక్క ఖనిజ వాహనం కూడా రవాణా కాకుండా కట్టుదిట్టమైన నియంత్రణ ఉండాలని ఆదేశించారు.ట్రాక్టర్ కాంట్రాక్టర్ల రవాణా వ్యయాలు, లోడింగ్ విధానం, వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. టోకెన్ జారీ, రవాణా, సరఫరా సమయాలను ముందస్తుగా నిర్ణయించి, పని దినాల్లో నిర్ణీత సమయాల్లోనే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖనిజాలను సరఫరా చేసే వాహన యజమానుల అభ్యర్థనలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఏడీ మైన్స్ విజయ భారతి, డీపీఓ వెంకట్ రెడ్డి, ఆర్టీఓ శిల్ప, నీటి పారుదల శాఖ అధికారి ప్రవీణ్, ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, భూగర్భ జల శాఖ అధికారి, మిషన్ భగీరథ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై కుత్బుల్లాపూర్ జోన్ ఇంజనీరింగ్ శాఖాఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం

బీఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్ గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 23

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్ గౌడ్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పేట్ బషీరాబాదు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణం, విద్యుత్ సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే.అధికారులతోసమగ్రంగా సమీక్షించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అభివృద్ధి పనిని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ,గౌడ్ మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103